జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :122 పేజీలు 8 వెల : 5 మంగళవారం 24 ఫిబ్రవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



## సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాభిక్ష

ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న హోంమంత్రి

జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లుపై అనిత

2వ

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం



**ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల డీఎస్సీ కూడా అందులోనే ఉంటుంది ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి లోకేశ్ సమాధానం**

**నేడు అసెంబ్లీలో వివరాలు ప్రవేశ పెడతాం**

**వైకాపా దేవదేవుడిని రోడ్డుకు లాగింది**

**మీడియాతో చిట్చాట్‌లో మంత్రి**

**సభకు రావటం సభ్యులుగా వారి బాధ్యత అని గుర్తుచేశారు. దేవుడిని కూడా వైకాపా నేతలు రోడ్డు మీదకు తీసుకురావవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయమన్నారు.**

అమరావతి: తిరుమలో కొలువుదీరిన దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగా బయటపెడతామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలన్నీ మంగళవారం అసెంబ్లీలో పెడతామని తెలిపారు. సోమవారం అసెంబ్లీ లాబీలో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. సభకు రావడం సభ్యులుగా వారి బాధ్యత అంటూ వైసీపీ ఎమ్మెల్యేలకు ఆయన సూచించారు. అసెంబ్లీకి రమ్మని ఎవ్వరూ బొట్టుపెట్టి పిలవరంటూ ఈ సందర్భంగా వారికి చురకలంటించారు. దేవుడిని సైతం వైసీపీ రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమన్నారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు చేయడం అభ్యంతరకరమని లోకేశ్ వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఆరోపణ వెల్లువెత్తాయి. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ నివేదికను ఇటీవల ప్రభుత్వానికి అందజేసింది సిట్. అయితే ఈ వ్యవహారంలో తమ తప్పేమీ లేదంటూ వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాకుండా.. కూటమి ప్రభుత్వం తమపై అసత్య ప్రచారం చేస్తోందంటూ వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీలో మంగళవారం ప్రవేశపెడతామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతామన్నారు. అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరని వైకాపా ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు.



2వ

పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

గంటముందే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

## ఎపిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



2వ

## సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత

కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం

## అసంఘటిత కార్మికులకు మేలు చేయాలి: ఎమ్మెల్యే పార్థసారథి



అమరావతి: ఏపీలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆదోని నియోజకవర్గం భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. కోవిడ్ బాధితులకు సహాయం కోసం ఈశ్రమ్ పోర్టల్‌ను అమల్లోకి తీసుకొస్తే, గత వైకాపా ప్రభుత్వంలో చాలా తక్కువ మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 18 లక్షల మంది కార్మికులు పేర్లు నమోదు చేసుకోవడం హర్షించదగిన విషయమన్నారు. గత వైకాపా పాలనలో విశ్వకర్మ యోజన జీవనజ్యోతి అటల్ పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు సైతం కార్మికులకు అందలేదన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద కేంద్రం రూ.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.25 లక్షలు వైద్య సేవలు, ఎక్కడైనా రేషన్ తీసుకునే అంశంపై మంత్రి స్పందించాలని కోరారు.

## కలుషిత ఆహారం పెట్టారంటూ విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిస్థితి తులు రోజురోజుకు దిగజారుతు న్నాయి. నాణ్యత లేని, కలుషిత ఆహారం పెడుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలతో వందలాది మంది విద్యార్థినులు అస్వస్థ తకు గురై దవాఖానల పాలవుతున్నారు. ఇటీవలే నాగర్‌కర్నూల్ సంఘటన మరవకముందే జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడురు గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. కలుషిత ఆహారం పెడుతున్నారని ఆరోపిస్తూ తరగతులు బహిష్కరించి రోడ్డెక్కారు.

మంచి ఆహారం పెట్టి, కనీస వసతులు కల్పించాలని, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు.

## జంటజలాశయాల్లో కాలుష్యంపై విచారణ



హైదరాబాద్: హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల కాలుష్యంపై హైకోర్టులో విచారణ జరిగింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. జలాశయాల్లో మురుగు, పరిశ్రమల వ్యర్థాలు చేరి.. నీళ్లు కలుషితమవుతున్నాయంటూ వార్తాపత్రికలో వచ్చిన కథనాన్ని సుమోటోగా తీసుకున్న సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. తాగునీటి జలాశయాల్లో వ్యర్థాలు చేరడంపై ఉన్నత న్యాయస్థానం జలమండలిని ప్రశ్నించింది. జలమండలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నీటిపారుదల శాఖ, జీహెచ్‌ఎంసీని ప్రతివాదులుగా చేర్చింది. జంట జలాశయాల నిర్వహణపై 4 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.



2వ

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం

హైదరాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షం

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

**రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి**

**దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం**

**డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటీ సిఎం భట్టి**

రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు.



2వ



2వ

అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతారామన్

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం



హైదరాబాద్: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భాగ్యనగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు భానుడు తన ప్రతాపం చూపినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మబ్బుపట్టి చల్లని గాలులు వీచడంతో నగరంలో ఆహ్లాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. చాలా రోజుల తర్వాత కురిసిన చిరు జల్లులు భాగ్యనగరాన్ని మురిపించాయి.ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న తరుణంలో హైదరాబాద్ నగర ప్రజలను వరుణుడు పలకరించాడు. నగరంలో ఆకాశం మేఘావృతం కాగా.. ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, కాచిగూడ సహా పలుచోట్ల చిరు జల్లులు కురుస్తున్నాయి. మరోవైపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం వల్లే వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా అబిడ్స్, బషీర్ బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అలాగే మీర్ పేట్, బడంగ్ పేట్ ప్రాంతాల్లోనూ వాన పడింది. ఎల్బీ నగర్, మలక్ పేట్, సరూర్ నగర్, చార్మినార్, బీఎన్ రెడ్డి, ఉప్పల్, నాగోల్, అంబర్ పేట్, వనస్థలిపురం, హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో ఈదురు గాలులు బలంగా వీచాయి. వికారాబాద్ ప్రాంతంలో వీస్తున్న భారీ ఈదురు గాలులు ప్రస్తుతం హైదరాబాద్ దిశగా వేగంగా కదులుతున్నాయి. ఈ ప్రభావంతో సాయంత్రం 6 గంటల తర్వాత

గచ్చిబౌలి, రాజేంద్ర నగర్, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో బలమైన గాలులతో కూడిన చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. నగరంలో వాతావరణం చల్లబడితే, జిల్లాల్లో మాత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన (రాళ్ల వర్షం) కురిసింది. భారీ గాలుల కారణంగా షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఎగిరిపోయాయి. కొన్ని రేకుల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతరామన్**



న్యూఢిల్లీ:దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు..భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై

ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు' అని పేర్కొన్నారు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..

# వందవరోజుకు చేరిన ఆదోని జిల్లా ఆందోళన

ఆదోని: ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదోని పట్టణంలో ఐక్య ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నారు. ఈ దీక్షలు సోమవారం 100వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఐక్య ఆధ్వర్యంలో నాయకులు ప్రజాసంఘాలు వివిధ పార్టీల నాయకులు ప్రజలు కలిసి కుంబాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం 100 మంది సీపీఐ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఆదోని జిల్లా సాధించేంతవరకు ఈ ఉద్యమం ఆగదని నాయకులు పేర్కొన్నారు. జిల్లాల పునర్విభజన ఆలోచన చేసిన ప్రభుత్వం ఆదోనిని విస్మరించిందని మండిపడ్డారు. అతిపెద్ద మార్కెట్ కేంద్రంగా, వ్యాపార కేంద్రంగా ఉన్న ఆదోనిని విస్మరించడం తగదన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

వికారాబాద్: రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు



చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ఉఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు.స్వాతంత్రం

వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ

చట్టాన్ని తీసుకురావడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్షను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

**మున్సిపల్ ఎన్నికలల్లో డ్రామా నడిపించారు**

**డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్**

**మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు మొత్తాన్ని ఒక డ్రామా నడిపించారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క రోజూ మున్సిపాలిటీల అభివృద్ధి గురించి చెప్పలేదని సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తిగా, ఒక డాక్టర్‌గా, రాజ్యాంగాన్ని నమ్ముకున్న వ్యక్తిగా అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు మా నాయకుడు హరీశ్‌రావు సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి మొదటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమైనా ఉందా అంటే మన్ను లేదు మశానం లేదని అన్నారు. దావోస్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విహార యాత్రకు చేశాడని.. మొత్తం 12 రోజుల పాటు వెళ్లిన ముఖ్యమంత్రి , దావోసు నుండి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు గురించి చెప్పలేదని పేర్కొన్నారు. పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు అయినా మాట్లాడతాడని అనుకుంటే ఆయన కూడా మాట్లాడలేదని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను విహార యాత్ర అంటున్నామని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులిచ్చి రెండో డ్రామాకు తెరలేపారని సంజయ్ మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడంలో రేవంత్ రెడ్డి ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు నిర్వహిస్తాడని.. మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో సభలు నిర్వహిస్తాడని చెప్పారు. ఏదో ఒక రకంగా ప్రజలను రేవంత్ రెడ్డి మభ్య పెడుతున్నాడని మండిపడ్డారు. ఇతర పార్టీలతో అంటకాగేది రేవంత్ రెడ్డి అని.. కానీ బీఆర్ఎస్‌కు బీజేపీకి లింక్ పెడుతున్నారని విమర్శించారు. వీణా వాణి గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత కేసీఆరే అని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని.. తగిన సమయంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని సంజయ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు కేసీఆర్ ను తిట్టడం తప్పా, అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని తెలిపారు. తప్పులు చేస్తే చెప్పండి అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ప్రతిరోజు తప్పులు చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో నిజాయితీగా ప్రజల సమస్యల పై చర్చ చేయాలన్నారు. ఈ బడ్జెట్ లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన హామీలకు నిధులు కేటాయించకపోతే వారందరూ కలిసి కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డికి ఫేవరేట్ సబ్జెక్ట్ అయిన రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుదామని తెలిపారు. సమావేశాలకు వచ్చే ముందు దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలుసుంటే బావుంటుందని రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు దేవాదుల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని రేవంత్ రెడ్డికి తెలుసు అని సంజయ్ అన్నారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయాల్సిందేనని తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో మాకు మైక్ ఇవ్వమని చెప్పండి, జలాల పై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజిని లాంటి వాడు, ఆయన చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు.

# రాజమండ్రిలో పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

**ఇప్పటికే నలుగురు మృతి..మరో నలుగురి పరిస్థితి విషమం**


**పాలవ్యాపారి గణెళిశ్ అరెస్ట్.. పరీక్షలకు పాల నమూనాలు**

రాజమహేంద్రవరం: రాజమ హేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో మరో ఇద్దరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరినగర్‌కు చెందిన ఎన్.శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) సోమవారం ఉదయం చనిపోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా పాలు కల్తీ కావడంతో మరణించారని తెలుస్తోంది. దీంతో పాలు పోసే వ్యక్తి గాణెళిశ్‌ను అరెస్ట్ చేశారు. పాలను పరీక్షలకు పంపారు. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో ఒక్కొక్కరుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో భాగిశెట్టి కనకరత్నం (76), తాడి కృష్ణవేణి (75) ఇప్పటికే మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. శివరాత్రి రోజు పాలు, పెరుగు చేదుగా అనిపించాయని కొంతమంది బాధితులు చెప్పారు. కోరుకొండ మండలానికి చెందిన గణెళిష్ అనే వ్యాపారి వీరందరికీ పాలు పోస్తున్నట్లు గుర్తించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

# వాట్సాప్ ద్వారా విద్యుత్ సేవలు

**సేవలను సులభంగా చేయాలన్న లక్ష్యం**

**టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ**



హైదరాబాద్: దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్ సేవలను ప్రారంభించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి, సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్‌లకు వాట్సాప్ చాట్‌బాట్ చెక్ పెడుతుందన్నారు సీఎండీ. విద్యుత్ సరఫరాలో ఫిర్యాదుల నమోదుతో పాటు బిల్లు జారీచేయకపోయినా, ఆన్‌లైన్ బిల్లు చెల్లించాక ఆ సమాచారం అప్డేట్ కాకపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏవైనా సమస్యలు తలెత్తినా, విద్యుత్ లైన్లకు చెట్లకొమ్మలు తగిలినా, విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నా.. ఇలా పలురకాల ఫిర్యాదులను వాట్సాప్ చాట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

# సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాభిక్ష

అమరావతి: జైలులోని ఖైదీలకు క్షమాభిక్ష విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లును అసెంబ్లీలో హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. ఖైదీల సంస్కరణల కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రం తెచ్చిన చట్టం మేరకు ఇక్కడ కూడా సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ఖైదీలు జైలులో ఉండి చదువుకునేలా అవకాశాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఖైదీల్లో పరివర్తన తీసుకురావటం కోసం చట్టంలో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని పేర్కొన్నారు. ఖైదీలు మారేందుకు, మానసిక పరివర్తన తెచ్చేలా ఓపెన్ ఎయిర్ జైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు.. వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఇక ఈ బిల్లుపై చర్చలో పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైళ్ల శాఖ ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ చట్టంలో ప్రస్తావన లేదన్నారు. జైళ్లలో ఖైదీల సంఖ్య పెరిగినా సౌకర్యాలు మాత్రం పెరగటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జైళ్ల శాఖలో 30 శాతం సిబ్బంది పోస్టులు ఖాళీగానే ఉన్నాయని వివరించారు. జైళ్లలో మహిళా సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని గుర్తు చేశారు. అండర్ ట్రయల్ ఖైదీలు న్యాయ సహాయం లేకపోవడంతో జైళ్లలోనే ఉండిపోతున్నారని గుర్తు చేశారు. చిన్న చిన్న కేసుల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారి సత్ ప్రవర్తన ఆధారంగా బయటకు పంపించాలన్నారు. ఖైదీలు జైలు నుంచి బయటకు వచ్చాక జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో తాము సైతం జైలుకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. జీవిత ఖైదు పడిన ఖైదులు 60 ఏళ్లు వయసు దాటిన వారికి క్షమాబిక్ష ప్రసాదించాలంటూ ప్రభుత్వానికి సూచించారు. క్షమాబిక్ష కోసం జైళ్లలోని చాలామంది ఖైదీలు ఎదురు చూస్తున్నారన్నారు. ఆ తర్వాత జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది.



# ఎపిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 10,57,899 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 5,31,275 మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి నుంచి అంటే మంగళవారం నుంచి మొదలయ్యే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం1,537 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎలాంటి గాడ్జెట్‌లకు అనుమతి లేదని ఇప్పటికే విద్యార్థులకు బోర్డు స్పష్టం చేసింది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది. అలాగే ఆ

ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యా సంవత్సరంలో చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో మొదటి సంవత్సరం గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, హిస్టరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. మిగిలిన, బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు, రెండో సంవత్సరం అన్ని సబ్జెక్టులకూ 24 పేజీల బుక్‌లెట్‌ను అందజేయనున్నారు. ఈ బుక్‌లెట్‌లోనే విద్యార్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు.విద్యార్దులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకెళ్లకుండా పరిశీలించి లోపలికి అనుమతించారు. బాలురు కు పురుషులు, బాలికలకు మహిళా సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి పరీక్ష కావడంతో విద్యార్దులు వెంట తల్లి తండ్రులు వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లారు..విద్యార్దులు ఉత్సాహంగా ఒకరిని ఒకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ లోపలికి వెళ్ళారు. ఉదయం చేరుకున్న విద్యార్దులు వారి యొక్క హాల్ టికెట్స్ నెంబర్ల సరి చూసుకొని పరీక్ష కేంద్రం లోపలికి వెళ్ళారు.

# సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు



న్యూఢిల్లీ: మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించ డాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది.తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్

## గంజాయి, మత్తు పదార్థాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం - సిఐ శరత్ బాబు

డ్రగ్స్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ శరత్ బాబు

**కారంపూడి, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 23 :**




పల్నాడు జిల్లా కారంపూడి మండలం పరిధిలోని స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో డగ్స్ వద్దు బ్రో నినాదంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఈగల్ టీం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అన్ని పాఠశాలలు, కళాశాలలోనూ ప్రత్యేక సదస్సులు పోలీస్ శాఖ నిర్వహిస్తుంది.. సోమవారం జరిగిన సదస్సులో కారంపూడి సర్కిల్ సి ఐ శరత్ బాబు మాట్లాడుతూ గంజాయి తంబాకు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే ఆనార్థాలను పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు.. మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనర్థాలను తల్లిదండ్రులకు, మీ ప్రాంతంలోని తెలిసిన వారికి వివరించాలని విద్యార్థులను ఆయన కోరారు.. డ్రగ్స్ వద్దు..చదువు ముద్దు అనే నినాదంతో ప్రతిఒక్క విద్యార్థి డ్రగ్స్ కు దూరంగా ఉంటూ చదువుకొని తల్లితండ్రులకు మంచి గౌరవం తెచ్చేలా ప్రతిఒక్క విద్యార్థి ఉన్నత స్థానాలను అధిరోహించాలని,డ్రగ్స్ కు అలవాటు పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ అనే నినాదంతో స్కూల్స్, కళాశాలల చుట్టూపక్కల 100 మీటర్ల పరిధిలో అమ్మకాలు జరిపే షాపులు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండంట్ అనిల్ కుమార్, ఈగల్ టీమ్ బృందం, సిబ్బంది రామకృష్ణ, సురేష్, మల్లీశ్వరి,జానీ తదితరులు పాల్గొన్నారు.

## అందని సాగునీరు

బీటలు వారుతున్న పొలాలు.ఆందోళనలో చందలూరు రైతులు

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



తెలుగు గంగా 20వ ఉప ప్రధాన కాలువకు సాగునీరు పారకపోవడంతో చందలూరు గ్రామ సమీపంలో దాదాపు 300 ఎకరాలు వరి పంట దెబ్బతినింది. నీరు పారించేందుకు కాలువపైపై అధికారులు పర్యవేక్షణ కొరవడింది. కనీసం కాలువ నుంచి ఎంత దూరం పారుతుంది ఎక్కడ అడ్డంకులు ఉన్నాయి అనేవి ఏవి పరిశీలించకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. మండల పరిధిలోని చందలూరుకు గ్రామ సమీపంలో చెరువు ఉంది. అలాగే తెలుగు గంగ ప్రధాన కాలువ నుంచి రుద్రవరం ఆర్ కొత్తపల్లి గ్రామాల మీదుగా చెరువు వరకు 20వ ఉపకాలువ ఏర్పాటు చేశారు. ఈ కాల్వ మరియు చెరువు పరిధిలోని రబీ సీజన్ కింద రైతులు వందలాది ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతము పంట కీలక దశలో ఉంది. గత కొద్దిరోజులుగా 20వ బ్లాకు ఉపకాలువ నుంచి. సాగునీరు పారకపోవడంతో వరి పంట ఎండు ముఖం పట్టింది. అలాగే ఎండల తీవ్రతకు పొలాలు బీటలు వాడుతున్నాయి ఈ సమయంలో సాగునీరు అందకపోతే పెట్టిన పెట్టుబడులన్నీ రాక పూర్తిగా అప్పుల్లో కొరకు పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

ఈ సమస్య పైకఆ కాలువ ఏఈ శిరీష రెడ్డి ని వివరణ కోరగా ప్రధాన కాలువ నుంచి 20వ ఉపకాలవకు. 12 సెంటీమీటర్ల మేర నీరు విడుదల చేశామని ఆ నీరు పారుతోందని అయితే చందలూరు వరకు నీరు వెళ్లడం లేదన్న విషయం తమ దృష్టికి రాలేదని అన్నారు. వెంటనే పరిశీలించి ఆ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి అనుమతితో 20 ఉపకాలవకు సాగు నీరు అదనంగా విడుదల చేయించి రైతులకు అందేలా చూస్తామని తెలిపారు.

## జిల్లావ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు....

**నంద్యాల 23. ఫిబ్రవరి:- (ఉదయం న్యూస్ ప్రతినిధి)**



నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఖూా గారి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ యంత్రాంగం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను కఠినంగా అమలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేయడం జరిగింది. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకువెళ్లకుండా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా నంద్యాల సబ్ డివిజన్ౘూా ఎం.జావళి ఖూా గారు నంద్యాల పట్టణ కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులను సిబ్బందిని ఆదేశించడం జరిగింది.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మాల్‌ప్రాక్టీస్‌కు తావులేకుండా ఉండేందుకు, పరీక్షలు ముగిసే వరకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకున్నారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం జరిగింది.

## భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలి.

ఫిబ్రవరి 23 వ తేదీన దేశవ్యాప్త నిరసన దినంలో భాగంగా దేవనకొండలో తహసీల్దార్ కి వినతిపత్రం...

**ఉదయం న్యూస్: దేవనకొండ ఫిబ్రవరి 23**




దేశంలోని పలు రాష్ట్రాల్లో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 అమలు జరుగుచున్నదని,అయితే చట్టం అమలు దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో లేదని, పార్లమెంటు చట్టం చేసి మూడు దశాబ్దాలు గడిచినా రాష్ట్రాల్లో ఇంకా వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయలేదని ఏఐటీయూసీ మండల నాయకులు వై.శేఖర్, వీరస్వామి లు ఆరోపించారు.

సోమవారం దేవనకొండలోభవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, వెల్ఫేర్ బోర్డులను పటిష్టం చేయాలని కోరుతూ 2026 ఫిబ్రవరి 23వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన దినం పాటించాలని అఖిలభారత భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఎఐటియుసి,అనుబంధం) పిలుపు ఇచ్చింది. ఆమేరకు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మండల తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1996 భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ప్రకారం వెల్ఫేర్ సెస్సును 2 శాతం గా పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూలు చేస్తున్న సెస్సును నేరుగా వెల్ఫేర్ బోర్డు ఖాతాకు జమ చెయ్యాలన్నారు. ఇతర పథకాలకు దారి మళ్లించిన వెల్ఫేర్ సెస్సును వెంటనే బోర్డుకు జమ చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగులో ఉన్న 46 వేల క్లైయిములను పరిష్కరించి, వెంటనే సొమ్మును లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సమక్షంలో వెల్ఫేర్ బోర్డు పై జరిగిన సమీక్షా సమావేశంలో ప్రమాద మృతుల కుటుంబాలకు వెల్ఫేర్ బోర్డు నుండి ఆర్థికసాయం అందించే పథకాన్ని పునరుద్ధరించే అంశం పక్కన పెట్టారు.పూర్వం నుండి అమల్లో ఉన్న ఈ పథకాన్ని కొనసాగించాలన్నారు. వృద్ధాప్యం కారణంగా పని చేయలేని యాభై సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండి వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని పిల్లలకు ఉన్నత విద్య/ విదేశీ విద్య / నైపుణ్య శిక్షణ కోచింగ్ అవసరాలకు ఆర్థిక సహాయం, రుణాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణ, రామంజి, మద్దిలేటి, శ్రీనివాసులు, నారాయణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !



మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మర్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చువుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు

బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు

చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని

ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవ డానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

**గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు**



యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు.భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

**సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం**

**మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి**

**అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల**

వాషింగ్టన్: దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ పక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ పక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల

ఓ సందర్భంలో

స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి.

భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

## జిల్లా స్థాయి లాంగ్వేజ్ (తెలుగు--ఇంగ్లీష్) ఫెస్టివల్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన రుద్రవరం ఆదర్శ పాఠశాల.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**




జిల్లా స్థాయి భాషా పోటీలు నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాల కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విశేష విజయాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. జిల్లా స్థాయి లాంగ్వేజ్ (తెలుగు, ఇంగ్లీష్) ఫెస్టివల్‌లో ఆదర్శ పాఠశాల, రుద్రవరం ప్రథమ స్థానాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవచ్చు అని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలుగు భాషలో నిర్వహించిన వివిధ పోటీలలో 7వ తరగతి విద్యార్థి యథీంద్ర సింహ అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ బహుమతిని సాధించారు. అలాగే ఇంగ్లీష్ భాషలో నిర్వహించిన పోటీలలో శశిధర్ ప్రథమ స్థానం సాధించగా, హారిక ద్వితీయ బహుమతిని గెలుచుకుని తమ ప్రతిభను నిరూపించారు. ఈ విజయాలు విద్యార్థుల కష్టపడి చేసిన సాధనతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు నిరంతర ప్రోత్సాహం ఫలితంగా సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దిన వైస్ ప్రిన్సిపాల్ రజినీ,ఉపాధ్యాయులకు, ముఖ్యంగా భాషా ఉపాధ్యాయులు, ఈరన్న,బషీర్, గౌసియా, దివాకర్, నాగరాజు, రాజ్ కుమార్, హాబీబా అందరికీ
ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులకు నిరంతర ప్రోత్సాహం అందిస్తూ అంకితభావంతో సహకరించిన,తల్లి తండ్రులకి, ఇంగ్లిష్ రాజ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులను నంద్యాల జిల్లా విద్యాధికారి పి. జనార్ధన్ రెడ్డి జిల్లా అధికారులూ అందజేశారు. ఈ విజయాలు భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలకు ప్రేరణగా నిలుస్తాయని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఆళ్లగడ్డలో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సోమవారం ఉదయం మార్క్‌ఫెడ్ డీఎం హరినాథ్ రెడ్డి, ఏడిఏ విజయ శేఖర్ శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి శనగ పంటను అమ్మకానికి తీసుకురావాలనుకునే రైతులు ముందుగా సమీపంలోని రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాకు రూ.5,875 చెల్లిస్తూ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు నాణ్యమైన శనగను మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చి ప్రభుత్వ ధరకు విక్రయించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఏవోలు కృష్ణ కిషోర్ రెడ్డి, సుమతి, శ్రీనివాస్ రెడ్డి, రంగ నేతాజీ, ప్రమీల,బీసీఎంఎస్ అధికారి ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రీడా పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రీడా పోటీలను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం క్రీడలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సిద్దిపేట కమిషనరేట్ పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచిందని కమిషనర్ ప్రశంసించారు. ఈ పోటీల్లో మన సిద్దిపేట విభాగం:3 బంగారు పతకాలు
2 వెండి పతకాలు7 కాంస్య పతకాలుమొత్తం 12 పతకాలను సాధించి కమిషనరేట్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. నిరంతరం విధులతో ఒత్తిడికి గురయ్యే పోలీస్ సిబ్బందికి క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వల్ల తోటి సిబ్బందిలో స్ఫూర్తిని నింపుతాయని, మైదానంలో ఆడే శారీరక క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. అధికారులు మరియు సిబ్బంది సమయాన్ని వృథా చేసే, ఆర్థికంగా నష్టపరిచే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆకర్షితులు కావద్దని, అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారం ధరలు అందుకే పెరుగుతున్నాయి: ఆర్థిక మంత్రి

**న్యూ ఢిల్లీ, ఉదయం న్యూస్**



ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేపట్టడంతోనే బంగారం ధరకు రెక్కలు వచ్చాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్ అన్నారు. ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో లేవన్నారు. ఈ పరిణామాలను ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు గమనిస్తోందని చెప్పారు. ఇక ఇటీవల అమెరికా సుంకాల్లో మార్పుల ప్రభావాన్ని భారత ఆర్థిక వ్యవస్థపై అంచనా వేయడం చాలా తొందరపాటు అవుతుందని పేర్కొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ నందు రైతాంగానికి మొండి చెయ్యి

తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించిన నాయకులు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నందు వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించలేక కూటమి ప్రభుత్వం రైతాంగానికి మొండి చెయ్యి చూపించిందని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు తెలియజేశారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తుగ్గలి తాసిల్దారు కార్యాలయం వద్ద రైతుల సమక్షంలో రాష్ట్ర బడ్జెట్ నందు రైతాంగానికి సరైన నిధులు కేటాయించని కారణంగా తహసిల్దార్ రవి కు రైతుల సమస్యలపై అర్జీను అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదని ఆయన తెలియజేశారు. వ్యవసాయాన్ని అగ్రస్థానంలో నిలుపుతానని చెప్పే మాటలు ఆచరణలోకి రాలేదని ఆయన తెలియజేశారు.రైతుల సమస్యలను పరిష్కరించుకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లింగనేని దొడ్డి నరసింహులు, రైతు సంఘం మండల కార్యదర్శి చదువుల కాశీనాథ్, యువజన సమాఖ్య మండల అధ్యక్షులు వడ్డే నాగేష్,వివిధ గ్రామాల రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**పత్రాలు లేని 80 బైకులు, మూడు ఆటోలు స్వాధీనం**

**గురజాల డిఎస్పి జగదీష్ మీడియాకు వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 23 :**



ప్రజల భద్రత, రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, నేరాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్ లో విస్తృతమైన కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం జరిగింది. గురజాల డి.ఎస్.పి జగదీష్ ఆదేశాల మేరకు లెనిన్ నగర్ లో పోలీసు అధికారులు, సిబ్బందితో సమన్వయంగా విస్తృత స్థాయిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు చేపట్టబడినవి. సోమవారం జరిగిన కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో 80కి పైగా ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు సీజ్ చేయడం జరిగింది. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచడం, ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు అదేవిధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే దిశగా హెల్మెట్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాలు కూడా నిర్వహించబడినవి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని తెలియజేశారు. నియోజకవర్గశీ వ్యాప్తంగా పోలీసు విభాగం సమన్వయం, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి అయింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని డి.ఎస్.పి జగదీష్ వెల్లడించారు. ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచడం. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే దిశగా హెల్మెట్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాలు కూడా నిర్వహించబడినవి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని తెలియజేశారు. నియోజకవర్గశీ వ్యాప్తంగా పోలీసు విభాగం సమన్వయం, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి అయింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని డి.ఎస్.పి జగదీష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు, దాచేపల్లి సిఐ పి. భాస్కరరావు, పిడుగురాళ్ల ఎస్ఐ మోహన్, దాచేపల్లి ఎస్ఐ షేక్ కాసిం పీరా, ఏఎస్ఐ శ్రీనివాసరావు, రైటర్ హనుమంతరావు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.



## పీఎం జన్మన్ హౌసింగ్ బకాయి సొమ్ము వెంటనే విడుదల చేయాలి.

**చింతపల్లి /(అరకులోయ ఉదయం న్యూస్ )**

చింతపల్లి మండలం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి మండలం చౌడు పల్లి పంచాయతీ పిన్న కొత్తూరు గ్రామం లో కరపత్రాలు పంచుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి
మాట్లాడుతూ పీఎం జన్మన్ స్కీమ్ 2023 న భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఈ స్కీం పాడేరు జిల్లాలో అత్యంత వెనుకబడిన పివిటిజి తెగల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పక్క గృహాలు మంజూరు చేస్తూ ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల బకాయి సొమ్ము విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 27న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు పాడేరు ఐటిడిఏ వద్ద నిర్వహించే ధర్నాకు పీఎం జన్మన్ లబ్ధిదారులు తరలిరావాలని ఆదివాసీ గిరిజన సంఘం పిలుపునిస్తోంది.
18753 మంది లబ్ధిదారులకు సి.ఎం ప్రకటించిన లక్ష రూపాయల సొమ్ము వెంటనే చెల్లించాలి.
పాడేరు ఐటీడీఏ పరిధిలో సుమారు 28570 వేల మంది పివిటి జిల్లాకు ఇళ్లు మంజూరు చేశారు. ఒక్కొక్కరికీ 2.39 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది. కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇళ్లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు పెంచకపోవడంతో పివిటిజి ప్రజలు తీవ్రమైన అప్పులు పాలయ్యారు. బకాయి సొమ్ము కోట్లాది రూపాయలు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల ఇళ్లు నిర్మాణం పూర్తికాలేదు. వర్షాలు, చలి తీవ్రతకు లబ్దిదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. పిఎంజన్మన్ హౌసింగ్ స్కిమ్కు అర్హతకలిగిన 3480 మందికి తక్షణమే ఇళ్ళులు మంజూరు చేయాలి.
పేద గిరిజనులకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలి.
పివిటిజి తెగలకు పిఎం జన్మాన్ స్కీమ్ తరహా పేద గిరిజనులకు గ్రామీణ హౌసింగ్ స్కిమ్ క్రింద అర్హతకలిగిన 15వేల మందికి ఇళ్లు నిర్మాణానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేయాలి. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లో నూటికి 98% మంది అటవీ వ్యవసాయ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేదలే. సంక్షేమ పథకాలకు అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు,
డిమాండ్స్
సీఎం చంద్రబాబు నాయుడు పెంచిన లక్ష రూపాయలు మరియు ఎంజిఎన్ ఆర్ జిఎస్ లో 39 వేలు చెల్లించాలి
సీఎం జన్ మన్ లబ్ధిదారులకు బకాయి సొమ్ము వెంటనే విడుదల చేయాలి .
పీఎం జన్ మన్. గ్రామీణ హౌసింగ్ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణానికి పెరిగిన ధరలకు అనుగుణంగా ఒకరికి రూ 10 లక్షల రూపాయలు పెంచాలి.
పీఎం జన్ మన్ లబ్ధిదారుల నుండి అక్రమ అవినీతికి పాల్పడుతున్న హౌసింగ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి.
)2.0 సర్వే చేసిన గిరిజనులకు ఇల్లు స్థలం మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించాలి.
గ్రామీణ హౌసింగ్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి అని ఆవేదన వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు జి లక్ష్మయ్య. పాంగి రాజబాబు పాపారావు. జి సత్తిబాబు. జి చిన్న ఎం రమేష్ సిహెచ్ బుజ్జిబాబు జి రాజు దితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.

**హోళగుంద, ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. ఇందులో 236 మంది విద్యార్థులకు గాను 11మంది విద్యార్థులు గైరాజరైనట్లు 225 విద్యార్థులు పరీక్ష రాశారు డిపార్ట్మెంట్ ఆఫీసర్ బడే సాబ్ తెలిపారు.

## మతిస్థిమితం లేని అనాధ వ్యక్తి మృతి అంత్యక్రియలు నిర్వహించిన పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మానవతావాదులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ
వ్యవస్థాపక అధ్యక్షులు సింగనేటి.నరసన్న మహారాజ్ గారు, కదిరి కోట శాలేమ్ గారు తెలుగుదేశం పార్టీ టౌన్ బ్యాక్ డైరెక్టర్ ,శావల బుజ్జిబాబు గారు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మినూరు నియోజకవర్గం అధ్యక్షులు ,ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి ముగతి ప్రతాప్ కుమార్ డి.ఎర్రన్న గారు బహుజన్ సమాజ్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప గారు చింపిరి శావల చిన్న పోతప్ప గారు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ,గుర్తుతెలియని అనాధ మగ మనిషి శవానికి పూల మాలలు వేసి అంత్యక్రియలు నిర్వహించివారు మాట్లాడుతూఆస్పరి మండలం శంకరబండ గ్రామ పరిధిలో 20 వ తారీఖున రాత్రి 11:45 నిమిషాల సమయంలో మతిస్థిమితం లేని మగ మనిషి వయసు 35/40 సంవత్సరాలు గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడం తో జ× గారికి సమాచారం అందడంతో వారు వెళ్లి తీవ్ర గాయాల పాలైన వ్యక్తిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా , మెరుగైన వైద్యం కోసం 21/02/2026 తేదిన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా ఎమ్మిగనూరు దగ్గరకు రాగానే మధ్యాహ్నం 12 గంటల సమయంలో సదరు వ్యక్తి మృతి చెందడంతో అతనినిఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రి లో పోస్ట్ మార్టం నిమిత్తం మార్చరి లో ఉంచి అతని కోసం ఎవరైనా బందువులు వస్తారని ఎదురు చూసినా అతని బందువులు ఎవరూ రాకపోవడంతో 22 వ తారీఖున ( ఆదివారం ) ఆస్పరి పోలీసుల వారి పర్యవేక్షణలో ఎమ్మిగనూరు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి సమాచారం ఇవ్వడంతో వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న మహారాజ్, కమిటీ సభ్యులు సహకారంతో ఎమ్మిగనూరు గోనెగండ్ల బైపాస్ రోడ్డు లో ఉన్న బీసీ స్మశాన వాటికలో
శావల శాంతిరాజు గారు నందవరం మండల ప్రధాన కార్యదర్శి,శావల భాస్కర్ గారు మండల నాయకులు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు యం.మహానంది గారు, మల్లేపోగు అబ్రహం గారు, కదిరికోట,సుందర రాజు గారు, గంజిల్లాసాంషాన్ గారు ,అనిల్ గారు ,యేసు రాజు గారు ఆస్పరి పోలీసులు మట్టి పూలమాలలు వేసి అంత్యక్రియలు పూర్తి చేశారు

## దేవనకొండ కొత్తపేట గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం

గ్రామాభివృద్ధే మా లక్ష్యం --- ప్రజల సేవే మా ధ్యేయం - తెర్నేకల్ వెంకప్ప, జనసేన పార్టీ ఇంచార్జి

**ఉదయం న్యూస్: దేవనకొండ ఫిబ్రవరి 23**



ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మరియు కొత్తపేట గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ తెర్నేకల్ వెంకప్ప గారు, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బొజ్జమ్మ గారు హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపడుతున్న ఈ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవనకొండ మరియు కొత్తపేట సర్పంచులు శ్రీ మాల బండ్లయ్య గారు, శ్రీ బాబు గారు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ గారు, సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్ గారు, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప గారు, ఎంపీడీఓ జ్యోతి గారు, పంచాయతీ కార్యదర్శి రాముడు యాదవ్ గారు, జనసేన మండల కన్వీనర్ వీరేష్ గారు, మహానంది--ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సరోజ గారు, కటిక ఉచిరప్ప (ఎక్స్ ఆర్మీ), రామాంజనేయులు గారు, అలారుదిన్నె మల్లయ్య గారు, ఆకుల వీరేష్ గారు, కాకర్ల శాంత కుమార్ గారు, బజారి గౌడ్ గారు, పరామల నాగేష్ గారు, చిన్న తిమ్మప్ప గారు, ఎం.కె. కొట్టాల అమిన్ గారు, బీజేపీ మండల కన్వీనర్ బొల్లెద్దుల కిరణ్ కుమార్ గారు, వీరయ్య స్వామి గారు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులతో పబ్లిక్ పరీక్ష బండిలను మోయించిన కస్టోడియల్ అధికారులను సస్పెండ్ చేయాలి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పబ్లిక్ పరీక్షా పత్రాలపై నిర్లక్ష్యం వ్యవహరించడం ఏమిటి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కు వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి సంఘాల జేఏసీకర్నూల్ కలెక్టరేట్లోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జేఏసీ నాయకులు ఉదయ్ శేఖర్ కృష్ణ రఘు ఆఫ్రిది కాజా మాట్లాడుతూ 2025 26 కు సంబంధించిన పబ్లిక్ పరీక్ష రాస్తున్న విద్యార్థులతోనే పరీక్ష బండిలను మోపించి భద్రపరచడం ఎంతవరకు సమంజసమని వారు అన్నారు పబ్లిక్ పరీక్ష నిర్వహణపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి కస్టోడియల్ అధికారులైన ధనుంజయ్ శ్రీనివాసులను సస్పెండ్ చేయాలని వారు అన్నారు అంతే కాక ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు లబ్ది చేకూర్చేందుకు ప్రాక్టికల్ పరీక్షకులలో అవకతవకాలకు పాల్పడ్డారని ఆ యొక్క ప్రాక్టికల్ పరీక్ష సీసీ కెమెరాల ఫుటేజిని బయటపెట్టాలని వారు అన్నారు కాబట్టే విద్యార్థులతో పరీక్ష బండిలను మోయించిన అధికారులను సస్పెండ్ చేసేంతవరకు పోరాడుతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బద్వేలు ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్

**అర్జీలు స్వీకరించిన ఆర్డీవో చంద్రమోహన్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ ఆర్డిఓ ఆఫీస్ లో జరిగిన రెవెన్యూ క్లినిక్ సదస్సులో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీ?విజయమ్మ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోజ్జా రోశన్న సోమవారం పాల్గొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూములకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఉన్న సమస్యలపై రైతుల నుండి అర్జీలను స్వీకరించారు.రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. అనంతరం సామాన్య ప్రజలకు, రైతులకు ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని రెవెన్యూ సిబ్బందికి విజయమ్మ సూచించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో ?చంద్రమోహన్ తహశీల్దార్ ఉదయభాస్కర్ రాజు బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య డిఏవో ఉదయ భారతి మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 367 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థకు 41, హౌసింగ్ శాఖకు సంబంధించి 37 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ బాబు, ఏవో సుధాకర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల పై ప్రజలలో సరైన అవగాహన కల్పించాలి

**(అరకులోయ ఉదయం న్యూస్ )**



అరకులోయ లోని స్థానిక అక్షయ ఇన్ ఫంక్షన్ హాల్ లో పాడేరు డిఎస్పి ఆర్. అభిషేక్ అరకులోయ . డుంబ్రిగూడ అనంతగిరి మండలంలోని మహిళా పోలీసుల అందరితో మీటింగ్ ని నిర్వహించినారు ఈ సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ నేరాలపై ప్రజలలో సరైన అవగాహన కల్పించడం లో మహిళా పోలీసుల ఒక పాత్ర చాలా ముఖ్యమైనది అని తెలిపినారుమహిళా పోలీసులు గ్రామంలో ఎక్కువగా ఉంటూ ప్రజల యొక్క సమస్యల్ని పోలీస్ స్టేషన్స్ యొక్క దృష్టికి తీసుకురావాలని. నాటు సారా గంజాయి వంటి సాగు వినియోగం విషయములు ప్రజలకి సరైన అవగాహన కల్పించాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో అరకు సీఐ ఎల్ హిమగిరి ఎస్ఐ జి గోపాల్ రావు పాల్గొన్నారు

# గౌరవెళ్ళి ప్రాజెక్ట్ పై సమీక్షా సమావేశం మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ అనేక కారణాలు లీగల్ ఇష్యూస్ వల్ల చాలా కాలం నుండి ఆలస్యం అవుతుంది.హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిన అవశ్యకత , అవసరం పై మా మీద పదే పదే ఒత్తిడి తీసుకొస్తున్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ తో,సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్ లు,రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాం.గౌరవెల్లి ప్రాజెక్ట్‌లోలీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలి. అదే విధంగా ప్రాజెక్ట్ భూసేకరణ, పనుల వేగవంతం పై ఎలా ముందుకు పోవాలో చర్చించడం జరిగింది.భూసేకరణ విషయంలో ఎలా ముందుకు పోవాలో వారికి హామీ ఇవ్వడం జరిగింది.భూసేకరణ కు వెంటనే నిధులు విడుదల చేస్తామని మంత్రి అధికారులకు హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ లో న్యాయ చిక్కులు ఎలా అధిగమించాలో చర్చించడం జరిగిందిబుధవారం సుప్రీం కోర్టులో కేసు విచారణ ఉంది..సుప్రీం కోర్టు లో ఎన్విరాన్మెంట్ కేసు గెలుస్తామని నమ్మకం విశ్వాసం ఉంది. గౌరవెల్లి ప్రాజెక్ట్ అన్ని విధాలుగా పూర్తి చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# అసెంబ్లీలో ఇవీ చర్చించాలి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరుతూ ఎమ్మెల్యేలందరూ ఉదయం తొమ్మిదికి అసెంబ్లీ సమావేశాలకు రావాలని, సమస్యలను సీరియస్‌గా చర్చించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ఆదేశించటం అభినందనీయం. అయితే వారు ఏ సమస్యల మీద చర్చిస్తారో తెలియదు. ముఖ్యంగా పట్టణాలలో ఇంటి పన్ను విషయం చర్చించాలి. గత ప్రభుత్వం హౌస్ టాక్స్ ప్రతి సంవత్సరం 15 శాతం పెంచుతూ బిల్ తెచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా దానినే కొనసాగిస్తుంది. అంటే ప్రతి సంవత్సరం15 శాతం. ఇలా పెంచుకుంటూ పోతే చివరికి సామాన్యుడికి టాక్స్ కట్టలేని స్థితి వస్తుంది. కనుక తక్షణమే 15 శాతం ఇంటి పన్ను కలుపుతూ పోయే బిల్లు రద్దు పరచేలా అసెంబ్లీలో చర్చించాలి. రద్దు చేయాలి. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినా బస్టాండుకు వెళ్ళినప్పుడు మరుగుదొడ్లు వాడితే మాత్రం ఐదు రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది. పక్క రాష్ట్రమైన తెలంగాణలో హైదరాబాద్ గాంధీ బస్టాండులో తాటికాయంత అక్షరాలతో "ఉచిత మూత్రశాల" అని ఉంటుంది. సినిమా హాళ్లు, హోటళ్లకు వెళ్లినా ఉచిత మూత్రశాల ఉంటుంది. విజయవాడ, గుంటూరులో, అన్ని బస్టాండ్లలో ఐదు రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. కనుక తక్షణమే ఆర్టీసి బస్టాండుల్లో ఉచిత మూత్రశాలలు ఏర్పాటు చెయ్యాలి. తరువాత రాష్ట్రంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి ఆశ్రమాల పేరుతో మోసం చేస్తున్నారు. తక్షణం ఈ అంశాలపైనా అసెంబ్లీలో చర్చించి, తగు చర్యలకు ఆదేశించాల్సిందిగా..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు విజ్ఞప్తి.

# జిల్లాను క్లీన్ ఆర్గానిక్ జిల్లాగా ఉంచడమే ప్రధాన లక్ష్యం.

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.**

**ఉదయం న్యూస్ అల్లూరి**



జిల్లా (పాడేరు)ఫిబ్రవరి : 21, పచ్చదనం, పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అల్లూరు జిల్లాని క్లీన్ ఆర్గానిక్ జిల్లాగా ఉంచడమే ప్రధాన ద్యేయమని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. "జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ " నినాదంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం పాడేరు మండలం, తుంపాడ పంచాయతీ తుంపాడు గ్రామంలో జి పి యు స్కూల్ గ్రామ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన స్వచ్ఛభారత్ - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సహాయ్ కలెక్టర్ కె సాహెత్ , పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, గ్రామ సర్పంచ్, జిల్లా అధికారులతో కలిసి వీధులలో, రోడ్లకు ఇరువైపు పరిశీలించి చుట్టుపక్కల నున్న వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామాన్ని శుభ్రంగా ఉండే విధంగా చూసుకున్నప్పుడే అభివృద్ధి అనేది ఉంటుందని తద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు. మన గ్రామం బాగుంటే మండలం బాగుంటుందని మండలం బాగుంటుందని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ అభివృద్ధి చెందే దేశాల తో పోటీ పడాలంటే ముందుగా గ్రామాలు స్వచ్ఛతలో ముందు వరుసలో ఉన్నప్పుడే అభివృద్ధి చెందిన గ్రామంగా ఉంటుందని ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితులు రావాలన్నా అలాంటి గ్రామాలను ఎంపిక చేసి రాయితీలు అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి నెలకు మూడవరంలో జరిగే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఏం లు, విద్యావంతులు,ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామాన్ని క్లీన్ గ్రామంగా ఉంచినప్పుడే స్వచ్ఛత, పరిశుభ్రతగా ఉన్నప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. ముందుగా పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తలు వేరు చేయాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ఇంట్లో విద్యార్థులకు అవగాహన ఉంటే ఆ ఇంట్లో వారందరికీ అవగాహన కల్పించవచ్చు అన్నారు. మన జిల్లాని,మన రాష్ట్రాన్ని వ్యర్థ రహిత పాలనకు ప్రజలంత సహకరించాలని చెప్పారు. సింగిల్ యూస్ నిషేధం పక్కాగా అమలు చేయాలని, సామాగ్రి కొనుగోలు చేసేందుకు వెళ్లినప్పుడు గుడ్డ సంచులు వినియోగించాలని అవి ప్రతి ఒక్కరు పాటించేలా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాంటివి ఎక్కడైనా వినియోగిస్తే జరిమానాలు విధించాలన్నారు. బయట మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై అందరు అవగాహన కలిసి పని చేయాలన్నారు. మన ఇంటిని మాదిరిగా పరిసర ప్రాంతాలు కూడా శుభ్రంగా ఉంచాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా వాణిజ్య సంస్థలు, హోటళ్లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత స్వచ్ఛంద ప్రతిజ్ఞ మరియు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా బాల్యవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం గ్రామంలో తడి పొడి చెత్తలు సేకరించే ఆటో సైకిల్ రిక్షా, లను ప్రారంభించారు. అదే గ్రామంలో గల చెత్త నుండి సంపదను తయారు కేంద్రన్ని పరిశీలించి, వర్మి కంపోస్ట్ తయారు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చెత్త ఉత్పత్తి కేంద్ర ప్రాంగణం వద్ద మామిడి, సపోటా, జామ మొక్కలను అసిస్టెంట్ కలెక్టర్ మాజీ శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్, గ్రామ సర్పంచ్ సూర్యకాంతం , మాజి ఎంపీపీ బుర్ర విజయ రాణి, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దుప్పాడ వెంకటరమణ, ఎస్టీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు ,జిల్లా పంచాయతీ అధికారి కేపీ చంద్రశేఖర్,డిఎల్పిఓ పి ఎస్ కుమార్ , డి ఎల్ డి ఓ జయ ప్రకాష్,ఐ సి డి ఎస్ సిడిపిఓ, యు పి ఆర్ డి ఇ ఆర్ డబ్ల్యు ఎస్, ఈ ఓ ఆర్ డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్, వీఆర్వో,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 27న చలో ఐటిడిఏ జయప్రదం చేయండి ఆదివాసీ గిరిజన సంఘం

**(అరకులోయ ఉదయం న్యూస్ )**



పిఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులకు బకాయి బిల్లులు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు వెంటనే జమ చేయాలని అరకులోయ మండలం చినలబుడు పంచాయితీ గొందివలస గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27 న చలో ఐటిడిఏ పాడేరు కార్యక్రమం విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు.ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు తుడుం క్లస్టర్ పెసా కార్యదర్శి ముసిరి మల్లన్న మాట్లాడుతూ పివిటిజి లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం జన్మన్ హౌసింగ్ ఇల్లులు మంజూరు చేసిందని ఇల్లులు నిర్మించుకున్న వారికి బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పీవీటీజీలకు లక్ష రూపాయలు పెంచినట్లు ప్రకటించి సంవత్సరం గడుస్తున్నా నేటికీ లబ్ధిదారుల ఖాతాలో జమ కాలేదని గ్రామీణ ఉపాధి హామీ ద్వారా ఇవ్వాల్సిన 29 వేలు ఇవ్వాలని పిఎం జన్మన్ పీవీటీజీ గ్రామాలకు 12 రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పిఎం జన్మన్ ఇల్లులకు 10 లక్షలు యూనిట్ ధర పెంచాలని 2.0 సర్వే చేసిన ఆదివాసులకు ఇల్లులు మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించాలని ఈ నెల 27 న పిఎం జన్మన్ లబ్ధిదారులు ఆదివాసులు పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కొర్ర. సుబ్బారావు, కొర్ర .రాజు, గెమ్మెలి .బుజ్జి బాబు, ముసిరి ముసిరి.అప్పన్న పాల్గొన్నారు.

# యూనివర్సిటీ క్రికెట్ క్రీడాకారిణికి సన్మానం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డలో 40 - 40 ఓవర్స్ మ్యాచ్లలో సందర్భంగా ఆళ్లగడ్డ క్రికెట్ క్రీడాకారిణి సాయి నికిత రెడ్డి చెన్నైలో అన్నా యూనివర్సిటీ కె ఎస్ రంగస్వామి ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ క్రికెట్ పోటీలకు ఉస్మానియా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విజయాలకు కృషిచేసిన సాయి నికితారెడ్డిని ఆళ్లగడ్డ డిప్యూటీ తహసిల్దారు పాత కుంట నర్సిరెడ్డి గారు , న్యాయవాది సుబ్బారెడ్డి, రమాదేవి గారు క్రీడాకారుని చాలువాతో , జ్ఞాపికను అందజేసి సన్మానించారు,రమాదేవి గారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ నుండి హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో లాయర్ గా ( అడ్వకేట్) చదువుతూ క్రికెట్ ఆడడం అన్నది గొప్ప విషయం, ఈ స్థాయిలో రాణించాలి అంటే కృషి పట్టుదలతోనే సాధ్యమవుతుందని వారు అన్నారు మహమ్మద్ గజిని గెలుపు కోసం 16 సంవత్సరాలు దండయాత్ర చేసి ఓటమి చెంది చివరకు విజయం సాధించారు అని దానిని మనం దృష్టిలో ఉంచుకొని గెలుపోటములను పట్టించుకోకుండా ప్రయత్నంతో ముందుకు సాగాలి అని రమాదేవి గారు అన్నారు డిప్యూటీ తాసిల్దారు పాత కుంట నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రీడలలో అబ్బాయిల కంటే అమ్మాయిలు ఎంతో చురుకుగా క్రీడలలో పాల్గొంటున్నారు క్రీడలను ఎంచుకుంటే కెరీర్లో ఉన్నత స్థాయిలో ఉండగలమని విద్యా ఉద్యోగాలలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని పాత కుంట నర్సిరెడ్డి క్రీడాకారులకు తెలిపారు

సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో క్రీడలలో ఎన్నో మార్పులు వచ్చాయి అనిఐపీఎల్ మ్యాచ్లు ప్రతి ఒక్క క్రియలో ప్రవేశపెట్టడం వలన ప్రతిభ ఉన్న క్రీడాకారులకు మంచి అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బరాయుడు పాల్గొన్నారు ,

# గ్రేటర్ రాయలసీమ జిల్లాలలో బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి: ఆంధ్రప్రదేశ్ బలిజ కాపు, తెలగ మహాసభ



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నంద్యాల పాత్రికేయ సమావేశంలో బలిజ సంఘీయుల డిమాండ్‌రాజకీయ నిర్లక్ష్యానికి గురవుతున్న బలిజ సామాజిక వర్గం: బలిజ నాయకుల ఆవేదనఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలిఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ గారి ప్రమాణ స్వీకారం వెంటనే చేయించేలాగా సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడం.ఆంధ్రప్రదేశ్ బలిజకాపు తెలగ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో గ్రేటర్ రాయలసీమ 12 నూతన జిల్లాలలో బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని బలిజ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.పాత్రికేయ సమావేశంలో మాజీ చిత్తూరు ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ గారు, తిరుపతి మాజీ శాసనసభ్యులు ఎన్ మోహన్ గారు, నంద్యాల బలిజ సంఘీయుల కళ్యాణ మండపం అధ్యక్షులు వర్ధంశెట్టి రాజారాం, బిజెపి నాయకులు, నంద్యాల బలిజ సంఘం మాజీ అధ్యకులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, బలిజ మహాసభ స్టీరింగ్ కమిటీ సభ్యులు న్యాయవాది శివప్రసాద్, అహోబిలం శ్రీకృష్ణదేవరాయ బలిజ అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్, డాక్టర్ గుర్రంకొండ ప్రభాకర్, నల్లగట్ల బాలుడు ప్రసంగించారు.బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆయా వర్గాలకు జనాభా నిష్పత్తి మేరకు అధికార, రాజకీయ రంగంలో భాగస్వామ్యం కలిగినప్పుడే ప్రజాస్వామ్యం ముందుకు వెళుతుందని భారత రాజ్యాంగం పేర్కొందన్నారు.గ్రేటర్ రాయలసీమ జిల్లాలలో 70 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే బలిజల నుంచి ఉన్నారని గుర్తు చేశారు. రాజ్యసభ, లోక్ సభ, శాసనమండలి మరియు జడ్పీ చైర్మన్ పదవులలో బలిజలకు ఏమాత్రం ప్రాతినిధ్యం ఇవ్వలేదన్నారు.భారత రాజ్యాంగం సమానత, సామాజిక న్యాయ సూత్రాల ప్రకారం బలిజలకు రాజ్యాధికారంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిర్లక్ష్యానికి గురైన బలిజలకు రాజకీయంగా న్యాయం చేయాలి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాలలో బలిజ ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారని, ముఖ్యంగా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లో హిందూ ఓటర్లలో అత్యధిక సంఖ్యలో ఉండేది బలిజలేనని నాయకులు అన్నారు.స్వాతంత్రం వచ్చినప్పటి నుండి గత 78 సంవత్సరాలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజ సామాజిక వర్గానికి ఒక్కసారి కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, లోకసభ, రాజ్యసభ ఎంపీ, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు కానీ, కనీసం ఒక కార్పొరేషన్ చైర్మన్ పదవి కూడా ఏ పార్టీ ఇవ్వలేదంటే రాజకీయంగా ఈ సామాజిక వర్గం ఎంత నిర్లక్ష్యానికి గురైందనేది స్పష్టంగా తెలుస్తోంది.తెలుగుదేశం పార్టీ 1982లో ఆవిర్భవించినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా బలిజ సామాజిక వర్గం ప్రతి ఎన్నికల్లో అండగా నిలబడి అభ్యర్థులను గెలిపించిందని, పలు ఉప ఎన్నికల్లో సైతం టీడీపీ పార్టీకి బలిజలు అండగా వున్నారని గుర్తు చేశారు.తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజలు ప్రధాన మద్దతుదారులుగా నిలిచి గెలిపించారన్న వాస్తవం మరచి పోకూడదన్నారు.ప్రతి ఎన్నికల్లో బలిజల ఓట్లను పొంది గెలిచిన తర్వాత ఏ విధమైన రాజకీయ గుర్తింపు ఇవ్వక పోవడం తీవ్ర విచారకరం, శోచనీయం. కేవలం తమను "ఓటు బ్యాంకు" గా మాత్రమే చూడడం పట్ల ఆయా పార్టీల పట్ల బలిజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.కర్నూలు, నంద్యాల జిల్లాలలో ఉన్న బలిజ సామాజిక వర్గానికి ఇప్పటికైనా రాజకీయంగా న్యాయం చేయాలని బలిజ మహాసభ కూటమి పార్టీలను డిమాండ్ చేస్తున్నదని చెప్పారు.బలిజ సామాజిక వర్గం డిమాండ్లు1. జనాభా నిష్పత్తి మేరకు బలిజలకు రాజ్యసభ, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టులలో అవకాశాలు కల్పించాలి.2. రానున్న పంచాయతీ ఎన్నికలలో జడ్పీ చైర్మన్, జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలు, అదేవిధంగా మున్సిపాలిటీలలో మేయర్, చైర్మన్, కార్పొరేటర్ల స్థానాలు జనాభా నిష్పత్తి మేరకు బలిజలకు కేటాయించాలి.3. నిర్మాణంలో ఉన్న బలిజ/ కాపు భవనాలను వెంటనే పూర్తి చేసి బలిజ సంఘీయులకు అప్పగించాలి.4. కాపు కార్పొరేషన్ పేరును " కాపు బలిజ తెలగ కార్పొరేషన్" గా మార్పు చేసి ఏడాదికి కనీసం రూ. 5 వేల కోట్లు కేటాయించి బలిజకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి.5. గతంలో బీసీ రిజర్వేషన్ సర్టిఫికెట్స్ కలిగివున్న బలిజలకు తిరిగి సర్టిఫికెట్స్ పునరుద్ధరించాలి.పాత్రికేయ సమావేశం అనంతరం రాయలసీమ వివిధ జిల్లాల నుండి వచ్చిన బలిజ సంఘ నాయకులతో తమ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై సమావేశంలో చర్చించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం... ఎంపీడీవో విశ్వమోహన్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రామాంజినమ్మ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని గల అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలియజేశారు.మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో విశ్వ మోహన్ తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 23 :**



పల్నాడు జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్వయంగా పర్యవేక్షించారు. సోమవారం నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా గదులను పరిశీలించారు. పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు తాగునీరు వంటి కనీస వసతుల్లో ఇబ్బంది కలగకూడదని అధికారులను ఆదేశించారు.

# గురజాల లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## న్యాయవాదుల ర్యాలీ, కోర్టు విధులు బహిష్కరణ

**గురజాల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 23 :**




కర్నూలు లో ఓ కేసు విషయమై పోలీసుస్టేషను కు వెళ్లిన బార్ అసోసియేషన్ న్యాయవాది ఎం పవన్ కుమార్ పై దాడి చేసిన సి ఐ విక్రమసింహా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురజాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు ఆధ్వర్యం లో సోమవారం న్యాయవాదులు కోర్టు ప్రాంగణం నుండి మెయిన్ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కె వి నాగార్జున, బి ఎన్ వి హనుమంతరావు, కొంగర హరిసత్యనారాయణ, బారెడ్డి నాగిరెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, డి వి రాధాకృష్ణ మూర్తి, పి హుస్సేన్ ఖాన్, కె ప్రభుదాసు, కనకం ఆదినారాయణ, ఆచంట శ్రీనివాసరావు, జక్కా చెన్నకేశవరావు, చీతిరాల కోటేశ్వరరావు, ఎం ప్రసాదరావు, కత్తి చలమరాజు, కర్రా చిన కోటేశ్వరరావు, కాపూరి రామకృష్ణ, నిమ్మల శ్యామలాదేవి, డి లింగరాజు, బి జ్ఞానసుందరి, వై నరసింహారెడ్డి, సి హెచ్ సురేష్, బుసా రామాంజనేయులు, సైదా, అనిల్, సి హెచ్ తిరుమలేశ్వరావు, కె నాగలక్ష్మీ, ఝాన్సీ, కె మణిదీప్, పేరుపోగు సురేష్, కె సువర్ణ కుమార్, జక్కా అనిల్, షేక్ నాగూర్ మస్తాన్, తాళ్లూరి సాల్మన్ రాజు, బి చిన సైదులు తదితరులు పాల్గొన్నారు .

# కేంద్ర రక్షణ శాఖ మంత్రి తో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కేంద్ర రక్షణ శాఖ మంత్రివర్యులు "రాజ్ నాథ్ సింగ్"లిని వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ లి"మంచూరు సూర్యనారాయణ రెడ్డి అనంతరం కేంద్ర మంత్రివర్యులు గౌ॥శ్రీ "రాజ్ నాథ్ సింగ్ ని శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ లిమంచూరు సూర్యనారాయణ రెడ్డి

# కడప జిల్లా టిడిపి కార్యాలయం నూతన భవనానికి శంకుస్థాపన చేసిన టిడిపి కడప పార్లమెంట్ అధ్యక్షులు భూపేష్ రెడ్డి..

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లాలో పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటు అన్నది ప్రతి టిడిపి కుటుంబ సభ్యుని యొక్క చిరకాల వాంఛ. అని కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి అన్నారు ఆదివారం కడపలో టిడిపి కార్యాలయానికి ఆయన భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పెద్దలు అధిష్టాన నిర్ణయం మేరకు పార్టీ జిల్లా కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసి, త్వరలో పూర్తి చేసాం.ఎన్టీఆర్ పార్టీ పెట్టినట్టు నుంచి టిడిపి ప్రభంజనం ఈ రాష్ట్రంలో కొనసాగుతూనే ఉంది..30 ఏళ్ల తర్వాత కడపలో జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు అవుతోంది.యువనేత నారా లోకేష్ ఆలోచన నుంచి పుట్టినదే పార్లమెంటు నియోజకవర్గం కార్యాలయాలు పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు నియోజకవర్గాల చెందిన నాయకులు కార్యకర్తలు హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..వచ్చే ఆరు నెలల కాలంలో పార్టీ జిల్లా కార్యాలయం పూర్తి చేసి కొత్త కార్యాలయంలో కార్యకలాపాలు మొదలుపెడతాం..తెలుగుదేశం పార్టీ సీనులకు అండగా నిలిచేందుకు మనోధైర్యాన్నిచ్చేందుకు జిల్లా పార్టీ అధ్యక్షుడు కార్యాలయంలో ఉండడం అవసరం..ఆ ఆలోచనతోనే నారా లోకేష్ పార్లమెంట్ నియోజక వర్గాలకు జిల్లా పార్టీ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు..తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తా..భూమి పూజ కార్యక్రమానికి కొందరు ఎమ్మెల్యేలు ఇన్చార్జిలో రాకపోవడం వెనక వేరే కారణాలు ఏమీ లేవు..తక్కువ సమయంలో సమాచారం ఇవ్వడం వల్ల రాలేకపోయి ఉండవచ్చు..పార్టీలో ఎక్కడ జిల్లా అధ్యక్షులు కి ఇతర నాయకులకు మధ్య గ్యాప్ లేదు..కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి....టిడిపి శ్రేణులు చిలకాలంగా ఎదురుచూస్తున్న పార్టీ కార్యాలయ నిర్మాణం జరగబోతోంది..రాబోయే రోజుల్లో కడప జిల్లా టిడిపి మరింత బలమైన పార్టీగా ఇక్కడ ఉండబోతోంది. ప్రజలు బలమైన మద్దతు ఇచ్చి మొన్నటి ఎన్నికల్లో గెలిపించారు..తెలుగుదేశం పార్టీ కూడా ప్రజలు పెట్టిన నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని పెద్ద ఎత్తున చేపడుతోంది..

# శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నావ్ జగన్ ఇక వైసీపీ పతనమే.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నావ్, నీ స్వార్థ రాజకీయం కోసం శ్రీవారిని వాడుకుంటున్నావ్ జగన్ ఇక మీ వైసీపీ పతనం మొదలైనట్లేనని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారుశాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన చాలా అభ్యంతకరం, సిగ్గు చేటనీ,శ్రీ వేంకటేశ్వరస్వామిని వైసీపీ రాజకీయాల్లోకి లాగడం, వాడుకోవడం భాధేస్తోందన్నారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారు, శ్రీవారిని రాజకీయంగా వాడుకోవడం మహా పాపమని చైర్మన్ అన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామిని నల్లరాయి అన్న నాస్తికుడు భూమన కరుణాకర్ రెడ్డి కి టీ టీ డి చైర్మన్ ఇచ్చి వైసీపీ ఎంతో పాపం ముటకట్టుకుందని, భూమన హిందువు కాదని, ఆయన కూతురు వివాహం ఏ సాంప్రదాయం ప్రకారం చేశారో తిరుపతి, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. మరో వైసీపీ నేత టీ టీ డి చైర్మన్ ఉన్న వై వి సుబ్బారెడ్డి తిరుమలలో గోవిందనామం బదులు బైబిల్ చేత పట్టుకొని జగన్ రక్షకా అంటు తిరుగుతారు. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో దేవుళ్ళకు, దేవాళయాలకు రక్షణ లేకుండా చేశారని, తిరుమల దేవాలయ విద్యుత్ అలంకరణలో సిలువను చూపిస్తారు, టీ టీ డి బస్సు టికెట్ల పై అన్యమత ప్రచారం చేస్తారు, శ్రీ రాముడి తల తీసి ఎత్తుకెళుతారు, దేవుడి రథం తగలబెడతారు ఆ మహా పాపం వల్లే వైసీపీ 11 సీట్లకు పడిపోయింది. అయినా వైసీపీలో మార్పు రాలేదు, ఆ నాయకులకు బుద్ధి రాలేదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసన మండలిలో శ్రీవేంకటేశ్వరస్వామినీ పాంప్లేట్లలా మార్చి, కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకొని వైసీపీ ఎమ్మెల్సీ లు ప్రచారం చేయడం, ధర్నా చేయడం, గోవిందా, గోవిందా, జై జగన్ అంటు నినాదాలు ఇది మంచి పద్ధతి కాదని ప్రజలు విమర్శలు చేస్తే మళ్లీ బుకాయిస్తూ చెప్పులు వేసుకోలేదంటారు, అక్కడ మహిళా ప్రతినిధులు వారి ఇళ్లలో నిత్యం పూజలు చేస్తారు, వారికీ ఇది తప్పు అనిపించలేదా, చాలా భాధగా ఉందన్నారు. జగన్ ఒక వైపు రౌడీలను తయారు చేస్తూ, మరో వైపు దేవుళ్లను తిట్టేవాళ్ళను తయారు చేస్తున్నారనీ, జగన్ ఇటీవల మాట్లాడుతూ ఆచితూచి మాట్లాడాలని అంటున్నారని, మాట్లాడడం కాదు జగన్ ఆచి తూచి అడుగులు వేస్తే బాగుపడతావ్ అన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**రాయచోటి, ఫిబ్రవరి 23: (ఉదయం ప్రతినిధి )**



రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని చురుగ్గా సాగుతున్న పలు దేవాలయాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలలో పలు ఆలయాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వము అటు శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన సొంత ఖర్చులతో పలు ఆలయాలకు విగ్రహాలను ఉత్సవమూర్తులను అందజేసి తెలిపారు .ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేవాలయాల అభివృద్ధికి విలువగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పనులు పూర్తయిన వెంటనే బిల్లులను కాంట్రాక్టర్లకు అందజేస్తున్నట్లు వివరించారు .చిన్నమండెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువ నాయకుడు మిన్నం రెడ్డి.మౌర్యా రెడ్డి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి యువ నాయకులు..ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు ఆలయ అర్చకులు ధర్మకర్తలు పాల్గొన్నారు.మండలంలోని సిబ్యాల గ్రామం లో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరిగిన వర వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసినటీడీపీ యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి . ఈ కార్యక్రమంలో రాయచోటి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట సుధాకర్ మరియు మండల గ్రామ టిడిపి నాయకులు జాకిర్,మదన్ మోహన్,రాజు తదితరులు పాల్గొన్నారు..శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో సోమవారం మిన్నం రెడ్డి.మౌర్య రెడ్డి పాల్గొన్నారు వీరభద్ర స్వామిని మౌర్య రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అధికారులు మోరియా రెడ్డిని ఆలయ మర్యాదలతో సత్కరించారు బ్రహ్మోత్సవాలకు కర్ణాటక రాష్ట్ర భక్తులు మరియు ఆలయ అధికారులు. ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని కితాబు ట సందర్భంగా వారు ఇచ్చిన విందులో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి...ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మదన్మోహన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె టీడీపీ మండలాధ్యక్షుడు మదన్మోహన్ మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మండలంలోని సరస్వతిపల్లె గ్రామం లో గల టిడిపి నాయకుడు బాబు ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా వారు ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి...ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి
మరియు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..పాపి రెడ్డి గారి పల్లెలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు మౌర్య రెడ్డి

# విద్యార్థుల అన్నం దోచుకుంటే ఊరుకోం!.... ఏఐఎస్ఎఫ్

**విద్యార్థుల కడుపు కొడుతూ,బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ను సస్పెండ్ చేయాలి,**

**కర్నూల్ జిల్లా కలెక్టర్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు**

**కౌతాళం ఉదయం న్యూస్**



: కౌతాళం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అవినీతి అక్రమాలు పై విచారణ చేపట్టాలని కర్నూలు జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనకబడిన కౌతాళం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బియ్యాన్ని,పౌష్టిక ఆహారాన్ని ప్రధానోపాధ్యాయుడు పక్కదారి పట్టించి బియ్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నాడు 16వ తేదీ సెలవు రోజు మధ్యాహ్నం సమయంలో పబ్లిక్ గా వాహనాలు ఏర్పాటు చేసుకొని పాఠశాలలో నిలువ ఉన్న బియ్యాన్ని అక్రమంగా తరలించడం జరిగింది అదేవిధంగా అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక తరగతులు కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మధ్యన భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలలో బియ్యమే కాకుండా ఎన్నో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. 17వ తేదీ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం,మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఆందోళన చేయడంతో వెంటనే అధికారులు హడావుడి చేసి పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడు పైన విచారణ జరిపి అక్రమాలు జరిగాయని వెంటనే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రధానోపాధ్యాయుడు పై చర్యలు తీసుకుంటామని తెలియజేసి తీరా ఉపాధ్యాయుడుకు అనుకూలంగా విచారణ నివేదికలను తయారుచేసి మండల అధికారులు చేతులు దులుపుకున్నారు ఇప్పటికైనా విద్యార్థుల కడుపు కొడుతూ,విద్యార్థుల నోటి దగ్గర కూడును దోచుకుని సొమ్ము చేసుకుంటున్నా ప్రధానోపాధ్యాయుడిపైన,అనుకూలంగా వత్తాసు పలుకుతున్న మండల విద్యాశాఖ అధికారి పైన చర్యలు తీసుకోవాలి.అలాగే అవినీతి అక్రమాలపై ప్రత్యేక అధికారిని నియమించి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర అధ్యక్షుడు అభి తదితరులు పాల్గొన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ని పిలిచి ప్రధానోపాధ్యాయుడిపై సమగ్ర విచారణ చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డిప్యూటీ డిఇఓ తో విచారణ చేసి ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటామని ఏఐఎస్ఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు.

# అరకు అంగన్వాడి సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**(అరకులోయ ఉదయం న్యూస్ )**



అంగన్వాడి వ్యవస్థ పటిష్టం చేయాలని 42 రోజులపాటు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకుడిగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దీక్ష శిబిరానికి వచ్చి ఇచ్చిన హామీ అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా 23 ,24 ,తేదీల్లో నిరసన దీక్షలు జరుగుతున్నాయి. అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రతిపక్ష హోదాలో ఇచ్చిన హామీ అధికారంలో వచ్చిన తర్వాత మర్చిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడి వేతనాలు పెంచాలని మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లు గా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ మాట్లాడుతూ, అంగన్వాడి వ్యవస్థ పటిష్టం చేయాలని అనేక పోరాటాలు నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తినట్లు వ్యవహరిస్తూ అంగన్వాడి వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుంది. అంగన్వాడి టీచర్లు వెల్పర్లు తమ జీవితాంతం పనిచేస్తున్న కనీస వేతనాలు అమలు చేయకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తుంది. ఏజెన్సీ లో అద్దె భవనాలకు అంగన్వాడి సెంటర్లు నిర్వహిస్తున్నారు . కట్టెలు బిల్లులు గ్యాస్ బిల్లులు ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదు ఈవిధ రకరకాల యాప్ పెట్టి సమాచారం ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. మారముల ప్రాంతాల్లో యాప్ సమస్య రోజురోజుకి పెరుగుతుంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇతర ఏ సౌకర్యాలు లేకపోయినా అనేక సమస్యలు తట్టుకొని అంగన్వాడి వ్యవస్థ కొనసాగిస్తున్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సౌకర్యాలు అంగన్వాడీలకు వర్తించడం లేదు ధరలకు అనుగుణంగా జీతాలు లేకుండా అన్ని రకాల బెనిఫిట్స్ వర్తించకుండా ప్రభుత్వ పథకాలు ఆపివేయడం ద్వారా అంగన్వాడీలు నష్టపోతున్నారు. ప్రతిపక్ష ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత డిమాండ్లు పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ ప్రెసిడెంట్ దురియ నిర్మల, కొర్ర లక్ష్మి,పి.గౌరమ్మ ,కె.సీత,టి.గౌరమ్మ, బి.భగ్యలక్ష్మి,పి.లలితకుమారి,ఎస్.నాగమ్మ , ఎస్.శారధ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛభారత్ సృష్టికర్త సంత్ గాడ్గే బాబా 150వ జయంతి వేడుకలు...

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**







అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భారీగా 100 బైకులతో ర్యాలీ....

సిరివెళ్ల..గోస్పాడు::అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంతు గాడ్గే బాబా 150వ జయంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా 100 బైకులతో యాలూరు నుండి రజక సంఘం వారంతా నాయకులు తో బైకు ర్యాలీ తో తిరుగుతూ గోస్పాడు మండల కేంద్రమైన నంద్యాలబి కోవెలకుంట్ల జాతీయ రహదారి వరకు వచ్చి, అనంతరం అభిరుచి మధు, రజక సంఘంతో కలిసి కాలినడకతో జిఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం గోస్పాడు మండల కేంద్రంలోని జిఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రాంగణంలో సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అభిరుచి మధు పాల్గొని సంతు గాడ్గే బాబా తన జీవితాంతం సమాజ హితం కోసం పాటువడ్డారన్నారు.అనంతరం అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సభ మీటింగ్ లో మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పితామహుడు సంతు గాడ్గే బాబా చరిత్రలో పరిశుభ్రతే దైవమని నిర్వహించిన తొలి సంఘ సంస్కర్త అని అన్నారు.పకృతిని కాపాడుకోవాలని చెప్పినా, పర్యావరణ వాది ఆయన జీవిత చరిత్ర నేటి, రేపటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన వివరించారు.ఆయన సన్యాసిగా జీవనం కొనసాగిస్తూనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, అందులో భాగంగా పరిసరాలు పరిశుభ్రత, విద్యా దానం, కుల వివక్ష నిర్మూలన, జంతుబలిని నిషేధించడం ఈ అంశాలపై జీవితాంతం పోరాటం చేశారు. ఆయన 150 పాఠశాలలు ఏర్పాటు చేసినందుకు ఆయన సేవలను గుర్తించి, మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో ఆయన పేరుమీద ఒక విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు చేశారన్నారు. ఆ గౌరవంతోనే భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ అనేకార్యక్రమాన్ని ఆయన పేరు మీదనే నిర్వహించడం జరిగిందన్నారు.ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన హాజరైన నాయకులకు,రజక సంఘ వారికి ప్రత్యేకంగా ఆహ్వానించి, పలు రకాల వంటకాలతో అతిథ్యం కల్పించారు.ఇంతటి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంను రజక సంఘం వారు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, బంగారయ్య, శ్రీరాములు , రజక సంఘం నాయకులుచిన్న నాగయ్య, మద్దిలేటి ,సుబ్బయ్య ,ఎల్లప్ప, ఆళ్లగడ్డ శంకర్, చిన్న మద్దిలేటి, సునీల్, మర్రిపల్లె నాగరాజు, ఎడవల్లి బ్రదర్స్, దొర్నిపాడు మోహన్ ,మహేంద్ర, నాగమద్దిలేటి ,తదితరులు, పాల్గొన్నారు.



# పాత చీరల్ని ఇలా చేస్తే కొత్తగా మారతాయి..






కొన్నిసార్లు చీరలు ఎక్కువసార్లు కట్టడం వల్ల మనకి వాటిని వాడాలనిపించదు. అలాంటప్పుడు వాటిని ఎలా వాడుకోవచ్చో ఇప్పుడు చూద్దాం. చీరలు మనకి ఎక్కువగా ఉన్నా, కొత్త చీరలు కొన్నప్పుడు పాతవాటిని వాడాలనిపించదు. అలాంటప్పుడు కొన్ని మెరుగులు దిద్దితే వాటిని మళ్ళీ చక్కగా కట్టుకోవచ్చు. అలాంటి మెరుగులు ఏంటి వీటిని వాడితే లుక్ ఎలా మారుతుందో తెలుసుకోండి.

చీరలకి రంగులు వేయడం కొత్త కళని తీసుకొచ్చి కొత్తవాటిలా చేస్తుంది. ముఖ్యంగా పట్టుచీరలకి ఇవి బాగా పనిచేస్తాయి. ఎక్కువగా వాడినవి ఓ రకమైన రంగులు వెలసిపోయినట్లుగా ఉంటాయి. అలాంటి వాటికి డై వేస్తే చక్కగా కొత్తగా మెరిసిపోతాయి.

డ్రెస్సెస్.. ఇవన్నీ కుదరవు అనిపిస్తే మీ చీరల్ని చక్కగా అందమైన పంజాబీ, కుర్తాలు వేసుకోవచ్చు. లేదా చక్కని లెహంగా కుట్టించుకుని మంచి క్రాప్‌టాప్‌తో స్టైల్ చేయొచ్చు. దీని వల్ల వాటిని వాడుకున్నట్లుగా కూడా ఉంటుంది.

బ్లౌజెస్.. అదే విధంగా, బ్లౌజెస్ కొత్తవి వర్క్‌వి తీసుకోండి. చీర ఓ మోస్తరుగా ఉన్న జాకెట్ స్టైలిష్, అందంగా ఉంటే ఆ చీరలు కట్టుకోవడానికి చాలా బావుంటాయి. చక్కని ఫ్యాషన్‌గా కనిపిస్తారు.

లేస్.. ఇక కొన్ని జార్జెట్ చీరలకి ఈ లేస్ మా బాగా సరిపోతాయి. చక్కని లేస్‌ని తీసుకొచ్చి బార్డర్స్‌కి వేయండి. దీంతో మీకు ఇష్టం లేని చీరైనా చక్కగా కొత్తగా మారి కొత్త లుక్‌ని ఇస్తుంది. కచ్చితంగా కట్టుకుంటారు.

# అందంగా డెకరేట్ చేసుకోండి

మన ఇంటిలో అతి ముఖ్యమైన ప్రదేశాలలో డైనింగ్ రూమ్ ఒకటి. ఇక్కడ కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ అంతా కలిసి భోజనం చేస్తూ.. ఆ రోజు వారికి జరిగిన అనుభవాలి, వారి జ్ఞాపకాలను, కథలను షేర్ చేసుకుంటూ ఉంటారు. అందుకే డైనింగ్ రూమ్ స్పెషల్‌గా, అందంగా ఉండాలి. మీరు కొత్త ఇంటిని డెకరేట్ చేసుకోవాలనుకున్నా, మీ డైనింగ్ రూమ్‌ను రెనోవేట్ చేయాలనుకుంటున్నారు.. మీరు డైనింగ్ రూమ్‌ను అందంగా అలంకరించడానికి మేము మీకు సహాయం చేస్తాం.





లైటింగ్.. లైటింగ్ అనేది ఇంటి అలంకరణలో ముఖ్యమైన అంశాలలో ఒకటి, ఇది డైనింగ్ రూమ్‌కు కూడా వర్తిస్తుంది. డైనింగ్ రూమ్‌లో లైటింగ్ బాగుంటే.. మీ కుటుంబ సభ్యులకు, అతిథులకు స్వాగతించే వాతావరణాన్ని సృష్టిస్తుంది. డైనింగ్ టేబుల్ పైన షాన్డిలియర్, లాకెట్టు లైట్ హ్యాంగ్ చేయండి. మీ డైనింగ్ రూమ్ పెద్దదిగా ఉంటే.. లేయర్డ్ లైటింగ్ యాడ్ చేయండి, మరిన్ని లైటింగ్ ఫిక్చర్‌లను జోడించడానికి ప్రయత్నించండి.?

ఫర్నిచర్.. డైనింగ్ రూమ్‌లోని ఫర్నిచర్.. డైనింగ్ రూమ్ రూపాన్ని, అనుభూతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ కాలం పాటు మన్నే.. హై క్వాలిటీ టేబుళ్లు, కుర్చీలను కొనుగోలు చేయడానికి ప్రయత్నించండి. మీ డైనింగ్ రూమ్ చిన్నగా ఉంటే, మరింత సన్నిహిత వాతావరణాన్ని సృష్టించడానికి రౌండ్ టేబుల్ ప్రిఫర్ చేయండి. ప్రత్యేకమైన, పరిశీలనాత్మక రూపాన్ని సృష్టించడానికి మీరు రకరకాలు కూర్చీలను వేయవచ్చు. మీ డైనింగ్ రూమ్ మరింత అందంగా, స్పెషల్‌గా డెకరేట్ చేయడానికి.. వాల్ డెకల్ గొప్ప మార్గం అని చెప్పొచ్చు. మీ గొడకు వాల్ గ్యాలరీ వేలడదీయండి. మీ గోడకు అద్దాలు కూడా తయారు చేయవ చ్చు, అవి గదికి కాంతిని ఇస్తాయి, స్థలాన్ని పెద్దవిగా చేస్తాయి.

టేబుల్ డెకర్.. డైనింగ్ టేబుల్ అనేది మీ డైనింగ్ రూమ్‌లో అలంకార అంశాలను చేర్చడానికి ఒక అద్భుతమైన ప్రదేశం. ఫ్లవర్ వాజ్, ఫ్రూట్ బౌల్ వంటి వాటిని టేబుల్‌పై ఉంచండి. మీరు మీ డైనింగ్ స్పేస్ కలర్ థీమ్‌కు సరిపోయేలా.. ప్లేస్‌మ్యాట్‌లు, న్యాప్‌కిన్‌లు, ఇతర ఉపకరణాలు యాడ్ చేయండి.

# ఈజీగా బరువు తగ్గుతారట..

ఎక్సర్‌సైజ్ చేసే ముందు కొద్దిగా ఏమైనా తిని చేయడం చాలా మంచిది. అయితే, ఎలాంటి ఫుడ్స్ తినాలో తెలుసుకోవాలి. చాలా మంది రెగ్యులర్‌గా వర్కౌట్ చేస్తారు. దీని వల్ల ఫిట్‌గా ఉంటారు. హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా దూరమవుతాయి. అయితే, ఎక్సర్‌సైజ్ చేసే ముందు ఎలాంటి ఫుడ్స్ తినాలి. ఏ ఫుడ్స్ తినడం వల్ల లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోవాలి. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే బరువు తగ్గడమే కాకుండా ఏకాగ్రత పెరుగుతుంది. అదే విధంగా కండరాలకి చాలా మంచిది.



అవోకాడో, ఎగ్.. అవోకాడో, ఎగ్స్ కూడా ప్రోటీన్, హెల్దీ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి రుచిగా ఉండడమే కాకుండా శక్తిని కూడా అందిస్తాయి. మీకు చాలా సేపటి వరకూ కడుపు నిండుగా ఉంటాయి. ఏంచక్కా వీటిని హ్యాపీగా తినొచ్చు.

స్మూతీస్.. స్మూతీస్ కూడా శక్తిని అందిస్తాయి. పండ్లు, కూరగాయలతో తయారైన స్మూతీస్‌లో కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి శక్తిని అందిస్తాయి. అయితే, ప్రోటీన్ పౌడర్ కండరాలని బాగు చేస్తాయి. కండరాలు మెరుగ్గా మారతాయి. కాబట్టి, స్మూతీస్‌లో ప్రోటీన్ పౌడర్ కలపండి. దీని వల్ల చాలా లాభాలు ఉన్నాయి.



డ్రై ఫ్రూట్స్.. నట్స్, డ్రై ఫ్రూట్స్‌ని కూడా కలిపి తినొచ్చు. వీటిలో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, హెల్దీ ఫ్యాట్స్ బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. వీటి వల్ల అప్పటికప్పుడు శక్తి లభిస్తుంది. ఆరోగ్యానికి చాలా మంచిది. హ్యాపీగా వీటిని తినొచ్చు. అయితే, వీటిని నానబెట్టి తినాలి. ఆ నానబెట్టిన నీటిని కూడా పారబోయకుండా తాగడం అలవాటు చేసుకోండి.



ఓట్స్.. ఓట్స్.. కూడా కార్బోహైడ్రేట్స్, ఫైబర్‌కి మూలం. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణ క్రియ సరిగ్గా ఉంటుంది. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ఓట్స్‌ని ఏవైనా పండ్లతో కలిపి తినడం మంచిది. అయితే, ఇందులో మసాలా ఓట్స్ దొరుకుతాయి. వాటిని తినకపోవడమే మంచిది. అంతలా కావాలనుకుంటే ప్లెయిన్ ఓట్స్‌తో మీరే ఉప్మాలా చేసుకుని తీసుకోవచ్చు.

ఆపిల్స్.. ఆపిల్స్ తీసుకోవడం చాలా మంచిది. వీటిని తినడం వల్ల హెల్దీ కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్ అందుతుంది. అదే విధంగా బాడీకి త్వరగా ఎనర్జీ అందుతుంది. కాబట్టి హ్యాపీగా వీటిని తిని ఏంచక్కా వర్కౌట్ చేయొచ్చు. దీని వల్ల కడుపులో హెవీగా కూడా ఉండదు. ఈజీగా వర్కౌటట్ చేయొచ్చు.

ఎగ్స్.. గుడ్లలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల బాడీకి శక్తి అందుతుంది. ప్రోటీన్ ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్లపై కొద్దిగా కారం, ఉప్పు చల్లి తినండి.

ఈ ఫుడ్స్ అన్నీ కూడా వర్కౌట్ చేయడానికి సరిపడా శక్తిని అందించి కండరాలను హెల్దీగా చేయడంలో సాయపడే కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, హెల్దీ ఫ్యాట్స్‌ని అందిస్తాయి.



# పనీర్ తింటే ఎముకలు స్ట్రాంగ్...




నాన్‌వెజ్ తినని వాళ్లకి పనీర్ బెస్ట్ ఆప్షన్. ఒక పనీర్‌తో పాలక్ పనీర్, కడాయ్ పనీర్, పనీర్ 65, పనీర్ బటర్ మసాలా, పనీర్ టిక్కా ఇలా అనేక వెరైటీలు ఎంజాయ్ చేయవచ్చు. పన్నీర్‌తో చేసిన వంటకాలే కాదు.. దీనిలో పోషకాలూ సూపర్‌గా ఉంటాయి. పాలను విరగొట్టి చేసే.. పనీర్‌లో కాల్షియం, విటమిన్ డి, విటమిన్ ఇ, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. పనీర్‌ను తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఎముకలు దృఢంగా ఉంటాయ్.. పనీర్‌లో విటమిన్ డి, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. పనీర్‌ను తరచు డైట్‌లో చేర్చుకుంటే.. గుల్లబారిన ఎముకలు గట్టిపడతాయి, ఆస్టియోపోరోసిస్ ముప్పు తగ్గుతుంది. కీళ్ల నొప్పులు దరిచేరకుండా ఉంటాయ్.

మహిళలకు మేలు చేస్తుంది.. మహిళలు పనీరు తరచు తీసుకుంటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. పనీర్ తీసుకుంటే.. రొమ్ము, కోలన్ వంటి క్యాన్సర్లు వచ్చే ముప్పు తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. పనీర్‌లో ఉండే మంచి కొవ్వు, ప్రొటీన్ల వల్ల గర్భిణులకు వేవిళ్లు, అలసట, బలహీనత వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఇందులో ఉండే క్యాల్షియం, ఫాస్ఫరస్ ఈ రెండూ కడుపులోని బిడ్డ ఎదుగుదలకు, తల్లీబిడ్డల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. పనీర్‌లోని పోషకాలు మహిళలకు మెనోపాజ్ దశలో ఎదురయ్యే చిరాకు, ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

గుండెకు మేలు చేస్తుంది.. పనీర్‌లోని లిపిడ్లు, పొటాషియం హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. తద్వారా గుండె సమస్యలు రాకుండా రక్షిస్తుంది. పనీర్‌లోని ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఇతర ఎముక సంబంధిత సమస్యల నుంచి రక్షిస్తాయి. పనీర్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా బరువు అదుపులో ఉంటుంది. పనీర్‌లోని మోనోశ్యాచురేటెడ్, పాలీఅన్ శ్యాచురేటెడ్ కొవ్వులు.. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి.


రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.. పనీర్‌లోని పోషకాలు మనలో వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఈ సీజన్‌లో పనీర్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరానికి రక్షణ దొరుకు తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. విటమిన్ ఇ, సెలీనియం, యాంటీ ఆక్సిడెం ట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది తరచు డైట్‌లో చేర్చుకుంటే ముతలు త్వరగా రావు. ఇందులో ఉండే కాపర్ వల్ల జుట్టు కూడా దృఢంగా తయారవుతుంది.

# నిమ్మరసంతో ఇవి కలిపి తింటున్నారా..




బిర్యానీలో, చికెన్ కర్రీ, మజ్జిగలో నిమ్మరసం వేసుకుని చాలామంది టేస్ట్ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. అయితే కొన్ని ఆహార పదార్థాల్లో నిమ్మరసం కలిపి తీసుకోకూడదని నిపుణులు అంటున్నారు.పసుపు పచ్చని రంగుతో మిలమిల మెరిసిపోయే నిమ్మను పోషకాల స్టోర్‌హౌస్ అనొచ్చు. ఈ పుల్లటి గుండ్రని పండులో ప్రోటిన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. నిమ్మకాయలో సి-విటమిన్ అధికంగా ఉంటుంది.. ఇది రోగ నిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని సిట్రిక్ యాసిడ్ చర్మం ముడతలు పడకుండా, కిడ్నీలో రాళ్లేర్పడకుండా చేస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. క్యాన్సర్‌తో కారకాలతో పోరాడతాయి. కాల్షియం ఎముకలను దృఢంగా ఉంచుతుంది. అందుకే.. రోజూ మన ఆహారంలో నిమ్మరసం కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, నిమ్మను కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తీసుకుంటే జీర్ణ సమస్యలు ఎదురవుతాయని, ఆహారం రుచి, ఆకృతిని నాశనం చేస్తుందని అంటున్నారు. నిమ్మకాయలతో కలిపి తినకూడని ఆహార పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పాలు, పాల ఉత్పత్తులు.. నిమ్మరసంలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులలో నిమ్మరసం కలిపి తీసుకుంటే.. వాటికి రియాక్ట్ అయ్యి విరిగిపోవడం, వాటి ఆకృతి పాడయ్యే అవకాశం ఉంది. అంతే కాకుండా, ఈ రెండింటిని తీసుకోవడం వల్ల యాసిడ్ రియాక్షన్ కారణంగా గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది.




స్పైసీ ఫుడ్.. నిమ్మరసంలో ఎసిడిక్ గుణాలు ఉంటాయి, ఇది స్పైసీ ఫుడ్స్ వేడిని తీవ్రతరం చేస్తుంది. స్పైసీ ఫుడ్‌లో నిమ్మరసం యాడ్ చేసుకుంటే.. అవి మరింత స్పైసీగా, ఘాటుగా మారతాయి.సీ ఫుడ్స్‌లో నిమ్మరసం యాడ్ చేసుకుని చాలా మంది ఎంజాయ్ చేస్తూ ఉంటారు. అయితే సోల్, ఫ్లౌండర్ వంటి కొన్ని రకాల చేపలలో నిమ్మరసం కలిపి తీసుకోకూడదు, , ఎందుకంటే ఇది వాటి సున్నితమైన రుచులను డామినేట్ చేస్తుంది.

తియ్యటి పండ్లు..

పైనాపిల్, పుచ్చకాయ, జామపండు, మామిడి వంటి పండ్లులో నిమ్మరసం వేసుకుని తింటే.. వాటి టేస్ట్‌ను నిమ్మరసం డామినేట్ చేస్తుంది. నిమ్మరసం ఎసిడిక్‌గా ఉంటుంది, పాలకూర వంటి ఆల్కలీన్ కూరగాయలతో ఇది కలిపి తీసుకుంటేముదురు రంగులోకి మారుతాయి. వాటి శక్తివంతమైన ఆకుపచ్చ రూపాన్ని కోల్పోతాయి. దీన్ని నివారించడానికి, వడ్డించే ముందు అటువంటి కూరగాయలకు నిమ్మరసం జోడించండి.



# ముందుకే కాదు, వెనక్కే నడవండి..

మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. రోజుకు కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయాలని నిపుణులు చెబుతున్నారు. నడక చాలా తేలికైన, చవకైన అందరికీ అందుబాటులో ఉండే అందరూ చేయదగిన వ్యాయాయం. నడవడానికి ప్రత్యేకమైన పరికరాలేవీ అవసరం లేదు. నడక రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. గుండె సమర్థంగా పనిచేస్తుంది. గుండెపోటు రాకుండా కాపాడుతుంది. హైపర్‌టెన్షన్ కంట్రోల్ ఉంటుంది. రోజు నడిస్తే.. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. రక్తంలో గ్లూకోజు స్థాయి తగ్గుతుంది. ముందుకు నడవడమే కాదు.. వెనక్కి నడిస్తే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి.. రివర్స్ వాకింగ్‌లో మామూలు నడకకంటే.. ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. దీనిలో కండరాలు ఎక్కువగా కష్టపడతాయి. అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ ప్రకారం గంటకు 3.5 మైళ్ల వేగంతో నడిస్తే.. 4.3 లు క్యాలరీలు బర్న్ అవుతాయి, అదేసమయంలో రివర్స్ వాకింగ్ వల్ల.. 6.0 లు బర్న్ అవుతాయని స్పష్టం చేసింది. కాబట్టి ప్రకారం, వేగంగా నడవడం కంటే రివర్స్ వాకింగ్ నిమిషానికి 40% ఎక్కువ కేలరీలు బర్న్ చేస్తుంది. మీ వ్యాయామాల తీవ్రతను పెంచడానికి ఇది గొప్ప మార్గం. దీనివల్ల త్వరగా బరువు తగ్గగలరు.

అర్థరైటిస్ ఉన్నవారికి మేలు చేస్తుంది.. ఈ రకమైన నడక ఆస్టియో ఆర్థరైటిస్, జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారికి పలు రకాల ప్రయోజనాలిస్తుంది. కండరాలను బలోపేతం చేస్తుంది. మోకాళ్లు, నడుము నొప్పి ఉన్నవారికి ఉపశమనాన్నిస్తుంది. రివర్స్ వాకింగ్ నడక వేగం, సమతుల్యత మెరుగుపరుస్తుంది. ఇతర ఫిజికల్ థెరపీ చికిత్సలతో కలిపినప్పుడు, మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్, జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, గాయాలు ఉన్నవారిలో రివర్స్ వాకింగ్ మేలు చేస్తుంది.

కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ని మెరుగుపరుస్తుంది.. రివర్స్ వాకింగ్.. గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రివర్స్ వాకింగ్ మీ కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌కు మేలు చేస్తుంది. రివర్స్ వాకింగ్.. గుండె, ఊపిరితిత్తులకు ఆక్సిజన్‌ను మరింత సమర్థంవంతంగా అందించడానికి సహాయపడుతుంది. రివర్స్ వాకింగ్ శరీరంలో కొవ్వు, మెరుగైన కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను తోడ్పడుతుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది.?

బుర్రకు పదును పెడుతుంది.. వెనక్కి నడిస్తే.. నడవడం వల్ల ఆలోచనా నైపుణ్యాలను పదును పెడుతుంది. అభిజ్ఞా నియంత్రణను పెంచుతుంది. ఇది కళ్లకు చాలా ఉపయోగకరంగా కూడా పని చేస్తుంది. ముఖ్యంగా మన శరీరంలోని ఇంద్రియాలను పదునుపెట్టి.. మానసిక, శారీరక సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది.

మోకాళ్ల నొప్పిని తగ్గిస్తుంది.. బయోమెకానిక్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం ముందుకు వాకింగ్ చేయడం కంటే వెనక్కి నడవటం వల్ల మోకాలి నొప్పిని తగ్గిస్తుందని పేర్కొంది. వెనక్కి నడవటం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుందని పేర్కొంది. బాడీని స్టిమ్యులేట్ చేస్తుందని మరో అధ్యయనం పేర్కొంది.

# మిస్ అవుతున్నాను



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను పుట్టి పెరిగిన చెన్నై నగరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు తన బాల్యం అక్కడే గడిచిందని, అప్పుడప్పుడు ఆ నగరాన్ని చాలా మిస్ అవుతుంటానని తెలిపారు.

ఇటీవల హిట్టయిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందంతో ప్రభాస్ ముచ్చటించారు. ఈ సినిమాలో సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించారు. సినిమా కథలో ఎక్కువ భాగం చెన్నై నేపథ్యంలో సాగుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్.. "మీరు చెన్నై నుంచి ఇక్కడికి వచ్చారని విన్నాను. చెన్నై గురించి మీకేం గుర్తుంది?" అని ప్రభాస్‌ను అడిగారు. దీనికి ప్రభాస్ బదులిస్తూ, "నేను పుట్టింది అక్కడే. చెన్నైలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నాను. హైదరాబాద్ వచ్చాక తమిళం దాదాపు మర్చిపోయాను. కానీ, రాజు మాస్టర్, ప్రభు మాస్టర్ వంటి వారితో పాటు తెలుగు పరిశ్రమలో పనిచేసే చాలా మంది టెక్నీషియన్లు తమిళులే.

వారితో మాట్లాడుతూ ఉండటం వల్ల నా తమిళం మళ్లీ మెరుగైంది. ఇప్పటికీ చెన్నై వెళ్లినప్పుడు డాన్ బాస్కో స్కూల్ ను చూస్తుంటాను. ఆ నగరం నాకెంతో ఇష్టం" అని తన జ్ఞాపకాలను పంచుకున్నారు.

'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై అజయ్ కుమార్ రాజు నిర్మించగా, యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది.

# అంచనాలు పెంచేలా..



కథానాయకుడు యశ్ నటించిన 'టాక్సిక్ : ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' నుంచి మేకర్స్ న్యూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సినిమా టీజర్‌ను నేటి (శుక్రవారం) ఉదయం 9:35 గంటలకు విడుదల చేస్తామని టీం ప్రకటించింది. ఈ మేరకు రిలీజ్ చేసిన న్యూ పోస్టర్ అందరిలోనూ అంచనాల్ని పెంచేసింది. ఇందులో రాయ పాత్రలో యశ్ రక్తాన్ని ఏరులై పారించినట్టుగా కనిపిస్తోంది. మంచు ప్రాంతమైనా కూడా ఎర్రని రక్తంతో నిండిపోయింది. ఇక అలా రక్తపాతాన్ని సృష్టించిన అనంతరం యశ్ మత్తులో మునిగేందుకు మందు తాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఈ మూవీ నుంచి మరి కొంత కథను రివీల్ చేసేలా టీజర్‌ను కట్ చేశారు. కథ, కథనం ప్రభావం అన్ని భాషల్లో ఒకేలా ఉండేందుకు టీజర్‌ను ఒకే భాషలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

ఈ సినిమా 1970ల కాలంలోని గోవా డ్రగ్ మాఫియా, అండర్‌వర్ల్డ్ నేపథ్యంలో సాగనున్నట్లు సమాచారం. యష్‌ని ఇందులో ఇప్పటివరకు చూడని స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించబోతున్నారని టీజర్‌ని బట్టి చూస్తుంటేనే తెలుస్తోంది. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు గీతూ మోహన్ దాస్ స్పెషల్ మేకింగ్ కలగలసి కంటెంట్ పరంగా భిన్నంగా ఉండబోతోందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలోనే అన్ని ఏరియాల్లోనూ భారీ ధరకి థియేట్రికల్ రైట్స్ అమ్ముడుపోయాయి. తెలుగులో ప్రముఖ నిర్మాత దిల్ రాజు దాదాపు రూ.120 కోట్లకు వాటిని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఓవర్సీస్‌లోనూ కళ్లు చెదిరే ధరకి రైట్స్ సేల్ అయినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# భాగస్వాములుగా..

అల్లు అర్జున్ వరుసగా రెండు భారీ చిత్రాల్లో నటిస్తున్నారు. అందులో ఒక చిత్రాన్ని ప్రస్తుతం అట్లీ కుమార్ దర్శకత్వంలో 'సన్ పిక్చర్స్' సంస్థ అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తి కాగానే లోకేశ్ కనగరాజ్‌దర్శకత్వంలో బన్నీ నటించే చిత్రం మొదలవుతుంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనుంది. లోకేశ్ కనగరాజ్ సినిమాలో తనకు అత్యంత ఆప్తులైన బన్నీ వాస్, చిన్ననాటి స్నేహితులు స్వాతి, నటరాజ్, సందీప్‌ను కూడా భాగస్వాములుగా చేస్తున్నారట బన్నీ.


ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ విషయాన్ని విశేషంగా ముచ్చటించుకుంటున్నారు. అల్లు అర్జున్‌కు బన్నీ వాస్ అత్యంత సన్నిహితుడన్న విషయం టాలీవుడ్ లో అందరికీ తెలుసు. వీరిలో నటరాజ్, సందీప్ బన్నీకి స్కూల్ మేట్స్ కాగా, స్వాతి సమీప బంధువు, చిన్ననాటి నేస్తమని తెలుస్తోంది. గతంలో తన తల్లి వైపు బంధువులైన 'ముత్తంశెట్టి మీడియా' సంస్థను 'పుష్ప-1'లో భాగస్వామిగా చేశారు బన్నీ. ఇప్పుడు అదే తీరున తన 23వ చిత్రంలో బన్నీ చిన్ననాటి మిత్రులను భాగస్వాములుగా చేయడం విశేషంగా మారింది.

స్నేహబంధంలో మధురాతి మధురాన్ని ఆస్వాదించే బన్నీకి అభిమానులన్నా ఎంతో ప్రీతి! తనను ఎంతగానో అభిమానిస్తూ, కొన్నిసార్లు ఎంతో దూరం నుంచి తనను కలవడానికి వచ్చే ఫ్యాన్స్‌ను బన్నీ సాదరంగా ఆహ్వానిస్తుంటారు. అంతేకాదు, బన్నీ ఫ్యాన్స్ ఓ సైన్యంగా మారి తమ హీరో పేరు ప్రఖ్యాతులను దశదిశలా మారుమోగేలా చేసేందుకు కృషి చేస్తుంటారు. ఇటీవల బెంగళూరులో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను నెలకొల్పారు అభిమానులు.

అక్కడే భవిష్యత్‌లో బన్నీ ఫ్యాన్స్ ఎలా నడచుకోవాలి అన్న అంశంపై ప్రణాళిక రూపొందించారట. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు బన్నీని ఎంతగానో అభిమానించే కేరళ స్టేట్‌లోనూ, కన్నడ, తమిళ సీమల్లోనూ ఆయన ఫ్యాన్స్ అసోసియేషన్స్‌ను ఓ పద్ధతి ప్రకారం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రచించారట. 'పుష్ప-2' తరువాత బన్నీకి ఉత్తరాదిన సైతం మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. దీనిని దృష్టిలో పెట్టుకొని నార్త్ ఇండియాలోనూ బన్నీ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను నెలకొల్పే యోచనలో ఉన్నారు అభిమానులు.

బన్నీ తన సన్నిహితులను నిర్మాతలుగా మార్చడం, ఫ్యాన్స్‌ను ఓ పద్ధతి ప్రకారం నడిపించడం గురించి తెలుగు చిత్రసీమలో పలువురు చర్చిస్తున్నారు.

ఒకప్పుడు చిరంజీవి ఫ్యాన్స్‌ను ఓ క్రమశిక్షణతో మెలిగేలా చేయడంలో బన్నీ తండ్రి అల్లు అరవింద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు తండ్రి బాటలోనే పయనిస్తూ బన్నీ తన అభిమానులను క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా తీర్చిదిద్దనున్నారని వినిపిస్తోంది. బన్నీ తరపున చేసే సేవా కార్యక్రమాల్లోనూ పాలు పంచుకోవడమే కాకుండా, ఆయన సినిమాల విడుదల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్యాన్స్ జాగ్రత్తలు తీసుకుంటారట! ఏది ఏమైనా రాబోయే బన్నీ రెండు చిత్రాలకు ఎంతో క్రేజ్ ఉంది. ఆ సినిమాల విడుదల సమయంలో బన్నీ ఫ్యాన్స్ ఏ తీరున వ్యవహరిస్తారో చూడాలి.



# డిమాండ్



బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'ధురంధర్' సక్సెస్ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. వాట్సాప్ వాయిస్ నోట్ ద్వారా కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ గుర్తుతెలియని వ్యక్తి బెదిరించినట్లు సమాచారం. ఈ విషయం ముంబయి పోలీసుల దృష్టికి వెళ్లడంతో క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు ప్రారంభించింది. బెదిరింపుల నేపథ్యంలో రణ్‌వీర్ నివాసం వద్ద భద్రతను పెంచారు.

ధురంధర్' మూవీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ తాజాగా తీవ్ర బెదిరింపులను ఎదుర్కొనడం ఇప్పుడు సినీ వర్గాల్లో కలకలం రేపుతోంది. డిసెంబర్‌లో విడుదలై సంచలన విజయం సాధించిన 'ధురంధర్' సినిమాతో రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన రణ్‌వీర్ సింగ్‌కు, వాట్సాప్ వాయిస్ నోట్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తి నుంచి బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ పంపిన ఈ వాయిస్ మెసేజ్ బాలీవుడ్‌లోనే కాదు, భద్రతా వర్గాల్లోనూ ఆందోళన కలిగిస్తోంది. ఈ బెదిరింపు వాయిస్ నోట్‌లో డబ్బులు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం ముంబయి పోలీసుల దృష్టికి వెళ్లడంతో వెంటనే క్రైమ్ బ్రాంచ్ రంగంలోకి దిగింది. వాయిస్ నోట్ పంపిన వ్యక్తి తనను తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం ఉన్నవాడిగా పేర్కొన్నట్లు ప్రాథమిక సమాచారం. అయితే ఈ అంశంపై పోలీసులు అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుతం ఆ వాయిస్ నోట్ ట్రేస్ చేయడం, కాల్ డేటా, డిజిటల్ ఆధారాల ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోంది. బెదిరింపుల నేపథ్యంలో రణ్‌వీర్ సింగ్ నివాసం వద్ద భద్రతను భారీగా పెంచారు. ముంబయి జుహూలో ఉన్న ఆయన ఇంటి చుట్టూ పోలీసు బలగాలు, ప్రైవేట్ బాడీగార్డులను మోహరించారు. రణ్‌వీర్ సింగ్, ఆయన భార్య దీపికా పదుకొనే నివసించే హౌసింగ్ సొసైటీలోనూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అయితే పెద్ద సంఖ్యలో ఆయుధాలతో ఉన్న గార్డులు మోహరించడంపై కొంతమంది నివాసితులు అసౌకర్యం వ్యక్తం చేయడంతో, సొసైటీ యాజమాన్యం పోలీసులకు లేఖ రాసినట్లు సమాచారం.

# వైరల్ న్యూస్

వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మిక-కృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు. విభిన్న పాత్రలతో తన మల్టీటాలెంట్‌ను నిరూపించుకుంటున్న రష్మికకు, ఈ 'కాక్‌టెయిల్ 2' బాలీవుడ్‌లో మరో పెద్ద బ్రేక్ ఇస్తుందేమో చూడాలి.



# 10 రోజులే

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) హీరోగా అరంగేట్రం చేయబోతున్నాడు. 'బలగం' చిత్రంతో సంచలనం సృష్టించిన వేణు యెల్దండి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఎల్లమ్మ' సినిమాతో ఆయన కథానాయకుడిగా పరిచయం కానున్నాడు. సంగీత దర్శకుడిగా అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, ఈ సినిమా కోసం నెలలో కేవలం పది రోజులు మాత్రమే కేటాయించేలా నిర్మాత దిల్ రాజుతో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకున్నట్లు డీఎస్పీ స్వయంగా వెల్లడించాడు. నిజానికి దేవిశ్రీని హీరోగా పరిచయం చేయాలని దర్శకుడు సుకుమార్ ఎప్పుడో ప్లాన్ చేశాడు. అయితే, తన తండ్రి మరణించడంతో ఆ ప్రాజెక్టుపై దృష్టి పెట్టలేకపోయానని, అందుకే అది ఆగిపోయిందని డీఎస్పీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. సుకుమార్‌తో పాటు దర్శకులు త్రివిక్రమ్, హరీశ్ శంకర్, నిర్మాత దిల్ రాజు వంటి వారు తనను ఎప్పటినుంచో నటన వైపు ప్రోత్సహించారని ఆయన గుర్తుచేసుకున్నాడు. ఎట్టకేలకు 'ఎల్లమ్మ' చిత్రంతో ఆయన నటుడిగా మారాలన్న కల నెరవేరుతోంది. గ్రామీణ నేపథ్యంలో దైవిక అంశాలతో ముడిపడిన ఈ కథలో డీఎస్పీ ఒక డప్పు కళాకారుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమా గురించి దేవిశ్రీ మాట్లాడుతూ.. "నిర్మాత దిల్ రాజు నన్ను సంప్రదించి, ఈ సినిమా కోసం నెలలో పది రోజులు కేటాయిస్తే చాలని, మిగిలిన సమయంలో నా సంగీత ప్రస్థానాన్ని కొనసాగించవచ్చని భరోసా ఇచ్చాడు. సంగీత దర్శకుడిగా నా తొలి సినిమా 'దేవి'.



# గద్దర్ అవార్డ్స్..



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇస్తున్న గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025 జ్యూరీ కమిటీలో కీలక మార్పులు చేశారు. స్పెషల్ జ్యూరీ ఛైర్మన్ గా నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజను నియమించారు. లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు స్థానంలో తమ్మారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఉగాది సందర్భంగా మార్చి 19న గద్దర్ సినీ అవార్డులను ప్రదానం చేయనున్నారు. గద్దర్ పేరు మీద ఇస్తున్న ఈ అవార్డులు సినీ పరిశ్రలో ఉత్తేజాన్ని నింపుతాయని ప్రభుత్వం భావిస్తోంది. 2024-25లో విడుదలైన సినిమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులను అవార్డులకు ఎంపిక చేయనున్నారు.

# 650కి పైగా



బన్నీవాస్, వంశీ నందిపాటి నిర్మాతల ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే బల్‌వంత్' అనే చిత్రాన్ని నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ,'650 పైగా స్క్రీన్లలో మా సినిమాను రిలీజ్ చేయబోతున్నాం. ఇది మా కాన్ఫిడెన్స్‌కి నిదర్శనం. నేడు రిలీజ్ అవుతుండగా.. గురువారం సాయంత్రం నుంచే చాలా చోట్ల పెయిడ్ ప్రీమియర్లను స్టార్ట్ చేశాం. అందరూ వచ్చి హాయిగా నవ్వుకుని వెళ్లండి. మేం కచ్చితంగా హిట్టు కొట్టబోతున్నాం' అని అన్నారు. 'ఇది నా కెరీర్‌లో బిగ్గెస్ట్ రిలీజ్, బిగ్గెస్ట్ సక్సెస్ అని అనుకోవచ్చు. మా మూవీని ఈ రేంజ్‌కు తీసుకు వచ్చిన వంశీకి థ్యాంక్స్.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.